18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
మంగళవారం | 31 డిసెంబర్ 2024 | పేజీలు 9

## స్పేడెక్స్ పీఎస్ఎల్వీ-సీ60 ప్రయోగం విజయవంతం

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చేపట్టిన పీఎస్ఎల్వీ-సీ60 ప్రయోగం విజయవంతమైంది. శ్రీహరి కోటలోని సతీశ్‌ధవన్ స్పేస్ సెంటర్ నుంచి వాహకనౌక సోమవారం రాత్రి 10.15గంటలకు నిప్పులు చిమ్ముతూ నింగిలోకి దూసుకెళ్లింది. టార్గెట్, ఛేజర్ ఉపగ్రహాలను నిర్ణీత కక్ష్యలోకి ప్రవేశ పెట్టింది. ఈ ఉపగ్రహాల బరువు 440 కిలోలు ఉంటుందని ఇస్రో తెలిపింది. వ్యోమ నౌకలను డాకింగ్, అన్ డాకింగ్ చేయగల సాంకేతిక అభివృద్ధే లక్ష్యంగా ఈ ప్రయోగం చేపట్టామన్నారు. పీఎస్ఎల్వీ ద్వారా ప్రయోగించిన రెండు చిన్న వ్యోమ నౌకలను అంతరిక్షంలోనే ఒకదానితో ఒకటి డాకింగ్ చేయించడం ఈ మిషన్ ప్రధాన లక్ష్యమన్నారు.





## దైవ సేవకులైతే
# సంకెళ్లు వేస్తారా..!

**ఆలయం నిర్మిస్తే... నేరమా..!**
**నూతన ఆలయ నిర్మాణానికి అడ్డంకులు**
**రేకలచేను గ్రామస్తులు ఆగ్రహం**

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** అక్రమ కేసులతో ఆలయ నిర్మాణాన్ని అడ్డుకున్నారు. దైవ కార్యానికి సంకెళ్లు వేశారు. గ్రామంలో ఓ వర్గం ఓర్వలేక దాతలపై ల్యాండ్ గ్రాబింగ్ కేసు పెట్టారని చంద్రగిరి నియోజకవర్గం, రామచంద్రాపురం మండలం, అనుపల్లి పంచాయతీ, రేకలచేను గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం జన్మస్థల శివాలయం దగ్గర ఆందోళన చేపట్టారు. గామస్తులు మాట్లాడుతూ 200ఏళ్లుగా నిత్యపూజలు అందుకుంటున్న శివాలయం శిథిలావస్థకు చేరిందని చెప్పారు. దీంతో గ్రామస్తులంతా చర్చించి పక్కనే ఉన్న స్థలంలో నూతన ఆలయ నిర్మాణం చేపట్టాలని తీర్మానం చేసుకున్నట్లు తెలిపారు. 20 గ్రామాలకు చెందిన దాతల సాయంతో అత్యంత వైభవంగా నిర్మిస్తున్న శివాలయం తుదిదశకు చేరుకుందని తెలిపారు. అయితే గ్రామానికి మిగతా 2లో



## తగ్గేదేలే..
## మమ్మల్ని ఆపేదెవరు?

**కొనసాగుతున్నఅక్రమ మట్టి తరలింపు**
**పట్టించుకోని రెవెన్యూ అధికారులు**
**అధికారుల తీరుపై గ్రామస్తుల ఆగ్రహం**



**వి.కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని తోటకనమపటాలమ్మ చెరువులో కొనసాగుతున్న మట్టి అక్రమ రవాణా. వివరాల్లోకెళ్తే తోటకనుమ గ్రామం వద్దపటాలమ్మచెరువు ఉంది. ఈ చెరువు నుండి టిప్పర్ల ద్వారా అక్రమంగా మట్టి తరలిస్తున్నారు. ఈ విషయమై నాలుగు రోజుల క్రితం పత్రికల్లో వార్త కథనాలు వచ్చాయి. స్పందించిన రెవెన్యూ అధికారులు మట్టి తరలింపును అడ్డుకున్నారు. నాలుగు రోజులు గడిచింది. మళ్లీ మట్టితరలింపు పనులు ప్రారంభమయ్యాయి. అదే గ్రామానికి చెందిన ఓ అధికార పార్టీ నాయకుడు దగ్గరుండి టిప్పర్ల ద్వారా మట్టి తరలించి సొమ్ము చేసుకుంటున్నారని గ్రామస్తులుగ్రామ రెవెన్యూ, పంచాయతీ అధికారులు పట్టించుకోలేదని ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. ఆ అధికారపార్టీ నాయకుడి తీరుపై గ్రామంలోని మిగతా అధికార పార్టీ యువకులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. గ్రామపంచాయితీ సంపదైన చెరువు నుండి అక్రమంగా మట్టిని తరలించి సొమ్ము చేసుకోవడంపై వారు మండిపడుతున్నారు. గ్రామ పంచాయతీకి రావాల్సిన పన్నులను నాయకుల జేబులో వేసుకుంటున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా రు. జిల్లా కలెక్టర్ ఇకనైనా స్పందించి పటాలమ్మ చెరువు నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని రక్షించాలని వారు కోరుతున్నారు.



## కేంద్ర మంత్రి చౌహాన్‌కి ఘన స్వాగతం

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తమిళనాడు అధికారిక పర్యటనలో భాగంగా తిరుపతి రేణిగుంట విమానాశ్రయానికి విచ్చేసిన కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు దిశా రూరల్ డెవలప్‌మెంట్, పిఆర్, ఫుడ్‌కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, ఎంఎస్ఎంఇ (రాజ్యభాష) ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ సభ్యుడు డాక్టర్ రాయులు ఘన స్వాగతం పలికారు.

## ఒక రోజు ముందే ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు పంపిణీ

**కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు జనవరి నెలలో పంపిణీ చేయాల్సిన చెల్లింపులు జనవరి 1వ తేది నూతన ఆంగ్ల సంవత్సరం తొలిరోజు కావడం వలన రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు డిసెంబర్ 31 వ తేదీన మంగళవారం ఉదయం 6 గంటల నుంచి లబ్ధిదారుల ఇంటి వద్దనే పెన్షన్ల పంపిణీ చేయాలని సచివాలయం సిబ్బందిని ఆదేశిస్తూ, ఎంపీడీవోలను, మున్సిపల్ కమిషనర్లను పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ఆదేశించారు. జనవరి ఎన్టీఆర్ సామాజిక భద్రతా పెన్షన్లను ఒకరోజు ముందస్తుగా మంగళ వారం పంపిణీపై జిల్లా కలెక్టర్ మండల పరిషత్ అధికారులు, మునిసిపల్ కమిషనర్లతో, సచివాల యం సిబ్బందితో, వెలుగు పిడి, లీడ్ బ్యాంకు మేనేజర్‌లతో టెలి కన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అధికారులకు సూచిస్తూ ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు జనవరిలో పంపిణీ చేయాల్సిన చెల్లింపులు డిసెంబర్ 31వ తేదీనే లబ్ధిదారుల ఇంటి వద్దనే పెన్షన్ల పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను సూచించారు. ఒకరోజు ముందుగానే అనగా 31వ తారీఖున పంపిణీ చేయవలసిన పెన్షన్ మొత్తాన్ని సోమవారం సంబంధిత అధికారులు డ్రా చేసి సేఫ్ కస్టడీలో ఉంచుకొని, 31వ తారీఖున ఉదయం 6 గంటల నుంచి పెన్షన్లు పంపిణీ చేపట్టాలని సూచించారు. డిసెంబర్ 31వ తేదీన ఎన్టీఆర్ భరోసా ఫించన్లు ఏదైనా మిగతా 2లో

## ఆహార శాఖ అధికారులమంటూ అక్రమ వసూళ్లు



4లో

## ప్రైవేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ బడులు తీర్చిదిద్దండి



## దైవ సేవకులైతే సంకెళ్ళు వేస్తారా..!

(మొదటిపేజీ తరువాయి)

చెందిన కొందరు స్వార్థంతో తహశీల్దార్ కు ల్యాండ్ గ్రాబింగ్ జరిగిందని తప్పుడు ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. ఎమ్మార్వో ఫిర్యాదుతో పోలీసులు దాతల పై ల్యాండ్ గ్రాబింగ్ కేసు నమోదు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దేవాలయం నిర్మిస్తే కేసులు పెడతారా..? అంటూ మండిపడ్డారు. నిర్మాణానికి ఆటంకం కల్పిస్తున్న వారు శివుని ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఇకనైనా రెవెన్యూ, పోలీసులు అధికారులు స్పందించి ఆలయ నిర్మాణానికి తోడ్పడాలని కోరారు.

## మహిళ సంఘాలతో ఆత్మీయ సమావేశం

**ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మహిళ నేత పులివర్తి సుధా రెడ్డి**

**రామచంద్రపురం మండలంలో సుమారు 834 మహిళా సంఘాల నిర్వహిస్తున్నారు**

**ఉన్నతి స్కీమ్ ద్వారా ఎస్సీ,ఎస్టీ సంఘాలకు ఉచితంగా లోన్లు ఇస్తున్న కూటమి ప్రభుత్వం**



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి మాట్లాడుతూ మహిళలకు సంఘాల ద్వారా సువర్ణ అవకాశం కల్పించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు . రాష్ట్రంలోని మహిళలను ఉన్నత స్థాయిలో చూడాలని ఉద్దేశంతో మహిళకు గొప్ప అవకాశం కల్పించిన మహోన్నత వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు . మహిళను వివిధ రంగాలలో చూడాలని ఉద్దేశంతో మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు . మహిళలకు కుట్టు మెషీన్లు, ఆన్ లైన్ విక్రయాలు, సంఘాలు, మహిళలకు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా జూట్ బ్యాగ్, కుట్టు మిషన్లు ద్వారా ఉపాధి, అన్ లైన్ ద్వారా పచ్చళ్ళు విక్రయాలు, మహిళల కోసం మరెన్నో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న రాష్ట్ర కూటమి ప్రభుత్వం అని మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి తెలిపారు.ముఖ్యంగా రామచంద్రాపురం మండలంలోని కొంత మంది ప్రతిపక్ష పార్టీ వాళ్ళు అధికారులను ఫోన్లు ద్వార బెదిరిస్తున్నారు అని మా దృష్టికి వచ్చింది.రామచంద్రాపురం మండలంలోని అధికారులకు నా విజ్ఞప్తి ..... మీరు అధికార, ప్రతిపక్ష పార్టీ పార్టీలకు బయపడకండి.మీరు చట్టాలను గౌరవించి.... చట్ట ప్రకారం ముందుకు వెల్లాలని మండల అధికారులు కోరిన మహిళ నేత పులివర్తి సుధా రెడ్డి. అనంతరం రామచంద్రాపురం మండలంలోని నిరుద్యోగ యువతీ యువకులకు సువర్ణ అవకాశం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో చంద్రగిరి మండలం నారావారిపల్లి గ్రామంలో జనవరి 3 తేదీన నిరుద్యోగ యువతీ, యువకులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సారిద్యంలో మెగా ఉద్యోగమేల నిర్వహిస్తున్నట్లు పులివర్తి సుధా రెడ్డి తెలిపారు. కావున ఈ ఉద్యోగమేళాను నిరుద్యోగ యువతీ యువకులు ప్రతి ఒక్కరికి ఇది మంచి సువర్ణ అవకాశం అని సుధా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం మండలంలోని అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు ,మహిళా సంఘాలు, తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి జిల్లా సదరన్ పవర్ వెండర్ అధ్యక్షులుగా గుర్రం వెంకటేష్ యాదవ్

**కోట, మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లా కోట మండలం ఉత్తమ నెల్లూరు గ్రామానికి చెందిన ప్రముఖ కైసర్ ప్రొడక్ట్స్ అండ్ స్పోర్ట్స్ ఫౌండర్ గుర్రం వెంకటేష్ యాదవ్‌కు ఆంధ్ర ప్రదేశ్ సదరన్ పవర్ వెండర్ అసోసియేషన్ తిరుపతి జిల్లా అధ్యక్షులుగా నియమిస్తున్నట్లు అసోసియేషన్ రాష్ట్ర నాయకులు తెలియజేశారు గత పది సంవత్సరాలుగా కైసర్ ప్రొడక్ట్స్ అండ్ ఎక్స్పోర్ట్స్ రంగంలో గూడూరు డివిజన్‌లోని అన్ని మండలాలలో అనేక ఆక్వా కంపెనీలకు, హ్యాచరీలకు, వ్యవసాయ పొలాలకు , ఇండస్ట్రీలకు సోలార్ ప్యానల్ ను పరిచయం చేసి తక్కువ బడ్జెట్ లోనే వారికి



అందుబాటులో ఉంచిన కైసర్ ప్రొడక్ట్స్ అండ్ స్పోర్ట్స్ ఫౌండర్ గుర్రం వెంకటేష్ యాదవ్ ఎంతోమంది యువతకు ఉపాధినిస్తూ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తి కి ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ వెండర్ అసోసియేషన్ తిరుపతి జిల్లా అధ్యక్షులుగా నియమితులైన అందుకు ఆయన మిత్రులు శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఒక రోజు ముందే ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు పంపిణీ

(మొదటిపేజీ తరువాయి)

కారణం చేత తీసుకోని లబ్ధిదారులకు 02.01.2025 తేదీన వారి ఇంటి వద్దనే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో జనవరి నెలకు సంబంధించిన 2,63,995 మంది ఫించన్ దారులకు సుమారు 112.59కోట్ల రూపాయలు పంపిణీ చేయను న్నామని, మంగళవారం అదే రోజు 100 శాతం ఫించన్లు పంపిణీ చేయాలని, దానికి అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకోవాల న్నారు. జిల్లాలో జనవరినెల ఫించన్లు ఒక రోజు ముందుగా 31.12.2024న ఇస్తున్న విషయాన్ని ప్రతి ఫించన్ దారునికి వ్యక్తి గతంగా తెలియచేయాలని, అలాగే ఫించన్ పంపిణీకి నిర్దేశించిన సిబ్బంది ఉదయం వారి గ్రామానికి 5.30 కి చేసుకుని తప్పకుండా ఆరోజు ఉదయం 6 గంటలకు పెన్షన్ల పంపిణీ ప్రారంభించాలన్నారు. ఎక్కడ కూడా ఏ ఒక్క పొరపాటు జరగకుండా ఫించన్లు పంపిణీ జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే గత నెలలలో ఏదేని కారణంతో ఫించన్ తీసుకోని వారికి ఈ నెల పింఛన్ మొత్తంతో కలిపి పంపిణీ చేయాలని అన్నారు. అలాగే నవంబర్ 2024 నెలలో జీవిత భాగస్వామి మరణించిన వారికి ఈ నెలలో 214 మందికి వితంతు పింఛన్ మంజూరు చేయడం జరిగిందన్నారు. కావున ఈ సమాచారం అందరికి తెలియచేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారులను, మునిసిపల్ కమిషనర్లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## మూడు చక్రాల సైకిల్ అందించిన జేసీ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా కలెక్టరేట్ నందు సోమవారం ఉదయం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలలో ఒకరికి ఆపటికప్పుడే విభిన్న ప్రతిభ వంతుడైన ఒకరికి మూడు చక్రాల ట్రై సైకిల్ ను అందించిన జిల్లా జాయింట్ కలెక్టర్ శుభంబన్సల్ తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలం, ఎంపేడు గ్రామం, ఈశ్వరయ్యకాలనీకి చెందిన గబ్బా వెంకటేశ్వర రావు, వయస్సు 55 సంవత్సరాలు అతను పుట్టుకతో విభిన్న ప్రతిభావంతుడని తాను నాలుగు చక్రాల బండిపై ఫ్లవర్‌వాజ్ కుండీలను విక్రయిస్తున్నని ఆలా చేయడం చాలా కష్టంగా ఉందని తనకు మోటార్ సైకిల్ ఇప్పిస్తే తాను దానిపై వెళ్ళుటకు సులభతరంగా ఉంటుందని కలెక్టరేట్ నందు జరిగిన పిజిఆర్ఎస్‌లో అర్జీని ఇచ్చి సహాయం అందించగలరని జిల్లా కలెక్టర్‌ను కోరగా, కలెక్టర్ ఆదేశాల మేరకు జాయింట్ కలెక్టర్ సదరు అర్జీని పరిశీలించి ఒక ట్రై సైకిల్ ను జిల్లా విభిన్న ప్రతిభావంతులు శాఖ వారి సహకారంతో



అందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నరసింహులు, ప్రతిభా వంతుల శాఖ పర్యవేక్షకులు వినోద్‌లు పాల్గొన్నారు.

## సచివాలయ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండాలి : కమిషనర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** సచివాలయ కార్యదర్శులు, నగర పాలక సంస్థ అధికారులు అందరూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, ఖచ్చితంగా సమయపాలన పాటించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను, కార్యదర్శులను ఆదేశించారు. సోమవారం ఉదయం నగరపాలక సంస్థ కార్యాల



యంలో అన్ని విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అన్ని సచివాలయాల కార్యదర్శుల హాజరు నమోదును పరిశీలించి, అందుబాటులో లేని వారిపై చర్యలకు ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది, కార్యాలయ అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలని, వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అన్నారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయం చేసుకుంటూ నగర అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ప్రతి సచివాలయం వద్ద కార్యదర్శులు తప్పనిసరిగా అందుబాటులో ఉండి, ప్రజల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర,, మేనేజర్ హాసిమ్, ఏసిపి బాలాజి, డి.ఈలు, సూపరింటెండెంట్లు ఉన్నారు.

## తిరుపతి పార్లమెంటు పరిధిలోని ఈఎస్ఐ హాస్పిటల్స్ సమస్యలకు పరిష్కారం చూపండి

**ఈఎస్ఐ డైరెక్టర్ జనరల్‌తో బేటీ అయిన తిరుపతి ఎంపి డా.మద్దిల గురుమూర్తి**

**తిరుపతి రెవిన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి పార్లమెంటు పరిదిలోని ఈఎస్ఐ హాస్పిటల్స్ సమస్యలకి పరిష్కారం చూపాలని కోరుతూ తిరుపతి ఎంపీ డా.మద్దిల గురుమూర్తి నేడు డిల్లీలో ఈఎస్ఐ డైరెక్టర్ జనరల్ అశోక్ కుమార్ సింగ్ తో ఆయన కార్యాలయంలో బేటీ అయ్యారు. ఈ సందర్బంగా శ్రీసిటీ పారిశ్రామిక వాడలో నిర్మించ తలపెట్టిన 100 పడకల ఈఎస్ఐ హాస్పిటల్స్ నిర్మాణంలో ఆలస్యాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పారిశ్రామికంగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంతాలలోని కార్మికులకు, సాదారణ ప్రజానీకానికి అవసరమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడంలో ఈ హాస్పిటల్స్ కీలక పాత్ర పోషిస్తాయని ఆయనకి వివరించారు. గత పార్లమెంటు సమావేశాలలో బాగంగా జీరో హవర్ లో ఈఎస్ఐ హాస్పిటల్స్ నిర్మాణం వేగవంతం చేయాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తిరుపతి 50 పడకల ఈఎస్ఐ హాస్పిటల్ పెరిగిన ఈఎస్ఐ లబ్దిదారుల ఆరోగ్య సంరక్షణ అవసరాలను తీర్చేందుకు సరిపోవటం లేదని ఈ హాస్పిటల్‌ను 100 పడకల హాస్పిటల్ గా పెంచాల్సిన అవసరాన్ని ఆయనకి వివరించారు. సత్యవేడు, తిరుమల, నాయుడుపేట, వరదయ్యపాలెం, నెల్లూరు జిల్లాలోని ముత్తుకూరు వంటి కీలక ప్రాంతాల్లోని అనేక ఈఎస్ఐ డిస్పెన్సరీలు ఇంకా ప్రారంబానికి నోచుకోకపోవడం వలన అనేక మంది లబ్దిదారులు అవసరమైన వైద్య సేవలు పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయనకి తెలియజేశారు. ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించి ఈఎస్ఐ లబ్దిదారులకి మెరుగైన ఆరోగ్య సంరక్షణ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని తిరుపతి ఎంపీ డా. మద్దిల గురుమూర్తి ఆయనకి విజ్ఞప్తి చేశారు. సమస్యలను సావదానంగా విన్న ఈఎస్ఐ డైరెక్టర్ జనరల్ సానుకూలంగా స్పందించారని సమస్యల పరిష్కరానికి తగు చర్యలు తీసుకొంటామని తెలిపారని ఎంపీ గురుమూర్తి తెలియజేశారు.



## వైద్య ఖర్చులు కోసం ఆర్థిక సహాయం



**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని కోట క్రాస్ రోడ్ ప్రాంతంలోని నక్కలవారి కండ్రిగ గిరిజన కాలనీలో క్యాన్సర్‌వ్యాధితో బాధపడుతున్న అన్నం లక్ష్మమ్మ అనే మహిళకు సోమవారం రాజనేని రామానాయుడు చారిటబుల్‌ట్రస్ట్ వ్యవస్థాపక అధినేత రాజనేని శ్రీనివాసులు నాయుడు దాతృత్వంతో వైద్యం ఖర్చుల నిమిత్తం రూ.15వేలను ట్రస్ట్ ప్రతినిధులు బాబు, భాస్కర్ల ద్వారా బాధిత మహిళలకు అందజేశారు.

## పైరు ధ్వంసంపై ఫిర్యాదు



**పెళ్లకూరు,మేజర్‌న్యూస్:** మండలంలోని పునబాక గ్రామానికి చెందిన మల్లేమాల మల్లికార్జున రెడ్డి ఇటీవల 70 సెంట్లు పొలంను కౌలుకు తీసుకొని సాగుచేస్తున్న తరుణంలో అదే గ్రామానికి చెందిన బత్తేయ్య 25 ఆవులతో పైరును మేపించేసాడు. దీంతో భాదితుడు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు.

## అధికారులు, కార్యకర్తలతో చల్లా సమావేశం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలస్థాయి అధికారులతో, కార్యకర్తలతో తెలుగుదేశం పార్టీ పుంగనూరు నియోజకవర్గం ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి సోమవారం గడ్డం వారి గ్రామపంచాయతీ, తెల్లనీళ్ళపల్లిలో గల తెలుగుదేశం మండలాధ్యక్షులు గువ్వల రమేష్‌రెడ్డి కార్యాలయం వద్ద నిర్వహించారు. చల్లా రామచంద్రారెడ్డి గ్రామాల వారీగా ప్రత్యేక సమస్యలు ఉన్న గ్రామస్తులను, కార్య కర్తలను అధికారుల సమక్షంలో గ్రామపంచాయతీల వారిగా విచారించి పరిష్కారం చేశారు. అంతే కాకుండా ఇంకనూ ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలని కొరడ మైనది. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ శాఖల అధికారులు, మండల పరిషత్, రెవిన్యూ, ఉపాధి హామీ పథకం, విద్యుత్, నీటి పారుదల, పంచాయతీ రాజ్ అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గువ్వల రమేష్‌రెడ్డి, ప్రదీప్‌రాజు, సుబ్రమణ్యం, రామచంద్ర, చంద్రమౌళి, మునిరాజ, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : డీఎస్పీ



**నాయుడుపేట టౌన్, మేజర్‌న్యూస్:** సైబర్ నేరాలబారిన పడకుండా ప్రజలు, యువత విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని నాయుడుపేట డీఎస్పీ జి.చెంచుబాబు తెలిపారు. సోమవారం నాయుడుపేట పోలీస్ సర్కిల్ కార్యాలయంలో అర్బన్ సీఐ బాబితో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. సైబర్ నేరాలపై మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో పెట్టుబడులు పెడితే అధిక మొత్తంలో డబ్బులు రెట్టింపు అవుతాయనే సైబర్ నేరగాళ్ల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. నకిలీ లోన్ యాప్స్‌లో రుణాలు తీసుకోకూడదని సూచించారు. సులభంగా లోన్ పొందవచ్చని, సామాజిక మాధ్యమాల ద్వారా లింకులు పంపుతారనీ, ఫోన్లు చేస్తారన్నారు. అలాగే వెరిఫికేషన్ లేకుండా, ఎలాంటి ధ్రువపత్రాలు లేకుండానే లోన్ ఇస్తామంటే అనుమానించాలని హెచ్చరించారు. తక్కువ మొత్తంలో రుణాలు ఇచ్చి భారీ మొత్తం తిరిగి చెల్లించాలని సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారన్నారు. సులభంగా లోన్ పొందవచ్చని, సామాజిక మాధ్యమాల ద్వారా లింకులు పంపుతారనీ, ఫోన్లు చేస్తారన్నారు. అలాగే వెరిఫికేషన్ లేకుండా, ఎలాంటి ధ్రువపత్రాలు లేకుండానే లోన్ ఇస్తామంటే అనుమానించాలని హెచ్చరించారు. తక్కువ మొత్తంలో రుణాలు ఇచ్చి భారీ మొత్తం తిరిగి చెల్లించాలని సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారన్నారు. ఫొటోలు అశ్లీలంగా మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో, బంధువులు, స్నేహితులకు పంపుతా మంటూ సైబర్ నేరగాళ్లు బెదిరిస్తారన్నారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే బాధితులు వెంటనే డయల్ 1930కి పోన్ చేసి సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సీఐ బాబి, సిబ్బంది పాల్గొన్నారు.

## దుప్పట్ల పంపిణీ



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ధర్మరాజు గుడి ఎదురుగా ఉన్న ప్రభుత్వ బాలికల వసతి గృహంలో శ్రీకాళహస్తి ఓం శ్రీ సత్యసాయి అన్నప్రసాద చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు దుప్పటి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్బిఐ కోవనూరు మేనేజర్ రమేష్ బాబు, ఆడిటర్ మల్లికార్జున్, హాస్టల్ వార్డెన్ హేమలత, ఆనందరావు, మెంబర్లు లలితమ్మ, పాండురంగయ్య చెట్టి, దామోదర్ నాయుడు, మిద్దెల రామయ్య, మునికృష్ణయ్య, సునీల్ కుమార్, మధు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఈ చలికాలంలో పిల్లలకు దుప్పటి చాలా అవసరం ఉంటుంది కాబట్టి ట్రస్ట్ తరఫున ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

## భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రెవెన్యూ సదస్సులు: డీటీ

### రెవెన్యూ సదస్సుకు 23 ఫిర్యాదులు




**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలలోని పెద్దయల్లకుంట్ల సచివాలయం వద్ద జరిగిన రెవెన్యూ సదస్సుకు డిప్యూటీ తాహాశిల్దార్ మాధవి హాజరైనారు. డిప్యూటీ తహసీల్దార్ మాట్లాడుతూ భూసమస్యల పరిష్కారమే ధ్యేయంగా భూములకు,కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ, సర్వే సంబంధించిన సమస్యలను పరిష్కరించే దిశలో ఒక నిర్దేశిత ప్రణాళికతో రెవెన్యూ సదస్సులను నిర్వహించడానికి షెడ్యూల్ తయారు చేశామన్నారు. సంబంధిత శాఖల అధికారుల బృందం ప్రతి రెవెన్యూ గ్రామాన్ని సందర్శించి ఫ్రీహోల్డ్, సెక్షన్ 22ఏ తదితర రెవెన్యూ సమస్యలను పరిష్కరించే దిశలో అధికార యంత్రాంగం గ్రామస్థాయిలో అందుబాటులో ఉండి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ రెవెన్యూ సదస్సుల వేదిక రెవెన్యూ సంబంధిత సమస్యలు పరిష్కారానికి చక్కగా ఉపయోగపడుతుందని, రెవెన్యూ సదస్సు నిర్వహించే రోజున వచ్చే అర్జీలకు ఎలాంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదని, రెవెన్యూ సదస్సుల సందర్భంగా స్వీకరించే ఫిర్యాదులన్నింటినీ రియల్‌టైమ్ గవర్నెన్స్ సొసైటీ రూపొందించిన గ్రీవెన్స్ రిడ్రెసల్ పోర్టల్లోని ప్రత్యేకవిండోలో ఆన్‌లైన్లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం గ్రామస్తుల నుండి పిర్యాదులు స్వీకరించారు. మొత్తం 23 పిర్యాదులు అందాయని ఆవిడ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం నాయకులు వినోద్ రెడ్డి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ భారతి, మండలసర్వేయర్ గుణశేఖర్, విఆర్ఓలు శ్రీజ, ఈశ్వరయ్య, వెంకట్రమణ, రవినాయక్, విజయ కుమార్ రెడ్డి, శ్రీజ, మంజుల, రెడ్డెప్ప, జ్యోతి, సుప్రియ, సుగుణమ్మ, యశోధ, సర్వేయర్లు, మణి, మోహన్, దేవాదాయ శాఖ, అటవీ శాఖ, రిజిస్ట్రేషన్ శాఖ, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలకు పోలీస్ వారి హెచ్చరిక

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రజలకు కార్వేటినగరం సీఐ హనుమంతప్ప మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా యువత మద్యం సేవించి వాహనాలు నడపడం, మద్యం సేవించి అల్లర్లకు పాల్పడడం, గొడవలు చేయడంవంటి పనులు చేయకుండా ఎటువంటి అవాంచనీయ ఘటనలకు పాల్పడకుండా ప్రశాంతంగా నూతన సంవత్సర వేడుకలు జరుపోకావాలని పోలీస్ వారు తలుపడమైనది. నూతన సంవత్సరం సందర్భంగా పోలీస్ వారిపై అధికారుల ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా వాహనాలు తనిఖీ, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్లు చేయడం జరుగుతుంది, ఒకవేళ ఎవరైనా నూతన సంవత్సరం సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడిపినచో వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోనబడుతుంది. కావున ప్రజలు ఎటువంటి అల్లర్లకు పాల్పడకుండా, మద్యం సేవించి వాహనాలు నడుపకుండా, ప్రజా శాంతికి బంగం కలిగించకుండా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని తెలియజేయడమైనది.



## పొరబాట్లు దిద్దుకోవడం కోసమే రీ సర్వే

### తహసీల్దార్ లోకనాథ పిల్లై

**ఎస్ఆర్.పురం, మేజర్‌న్యూస్:** గత ప్రభుత్వంలో జరిగిన పొరబాట్లను సరిదిద్దుకునేందుకు గ్రామస్థాయి రీసర్వే చేస్తున్నామని, రెవెన్యూ సభలను నిర్వహించి ప్రతి సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నామని తాసిల్దార్ లోకనాథ్ పిళ్ళై అన్నారు. సోమవారం రెవెన్యూ సిబ్బందితో కలిసి 50 కనికాపురం గ్రామంలో రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. అనంతరం రీసర్వేపై ర్యాలీ నిర్వహించినారు. ఆయన మాట్లాడుతూ మండలంలో 23 గ్రామపంచాయతీలకు గాను 38 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. ఇందులో ఆరు రెవెన్యూ గ్రామాలలో రీసర్వే జరిగింది. గత ప్రభుత్వంలో జరిగిన పొరబాట్లను సరిదిద్దుకునేందుకు గ్రామస్థాయి రెవెన్యూ సభలను పైస్థాయి అధికారుల సూచన మేరకు నిర్వహించాము. ఆ విధంగానే సిబ్బందికి ఆదేశాలు జారీ చేశాము. తప్పులు ఉన్న రెవెన్యూ నెంబర్లలో రైతులు అర్జీలు ఇచ్చారు. వాటిని రైతుల దగ్గర నుండి స్వీకరించాము. పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తున్నాము. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టింది. 50 కనికాపురం గ్రామంలో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించాం. పంచాయతీలో సమస్యలు ఉన్న గ్రామస్తులకు రైతులకు అవగాహన కల్పించారు. పరిష్కరించే దిశగా తన సిబ్బందితో కలిసి ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు.




## నూతన సంవత్సర వేడుకల్లో హద్దు దాటితే కఠిన చర్యలు : డిఎస్పి



**తడ (శ్రీసిటీ) మేజర్‌న్యూస్:** నూతన సంవత్సర వేడుకల ముసుగులో ఎవరైనా హద్దు దాటితే కఠిన చర్యలు తప్పవని శ్రీసిటీ డిఎస్పి పైడేశ్వర రావు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నూతన సంవత్సరం సందర్భంగా శ్రీసిటీ డీఎస్పీ సర్కిల్ పై పకడ్బందీ నిఘా పోలీసు శాఖ ఉంచడం జరిగిందని, శ్రీసిటీలో వందలాది దేశ విదేశీ పరిశ్రమలు ఉండడం అందులో వేలాదిమంది కార్మికుల పనిచేస్తుండడం, పారిశ్రామిక వార్డులో పలు గ్రామాలు ఉండడంతో వారందరికి ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ముందస్తుగా హెచ్చరిస్తున్నట్లు తెలిపారు. నూతన సంవత్సరం వేడుకలు ముసుగులో జూదం ఆడడం, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం, వాహనాలు అతివేగంగా నడుపుతూ హారంలో వేసి శబ్ద కాలుష్యంతో ఇతర సామాన్య ప్రజలను ఇబ్బంది భయభ్రాంతులకు గురి చేయడం, బహిరంగ ప్రదేశాలలో అర్ధరాత్రి కేకులుకట్ చేసి కేరింతలు వేయడం, స్పీకర్లు పెట్టి విపరీతమైన సౌండ్‌తో పాటలు పెట్టడం, మైనర్ పిల్లలు వాహనాలు నడపడం, డీజేలంఅంటూ డాన్స్‌లంటూ పెట్టడం చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, అదేవిధంగా శ్రీసిటీ పరిధిలోని ఇతర ప్రాంతాలలో వైన్ షాపు నిర్దేశించిన సమయానికి మూసివేయాలని , 31వ తేదీ సాయంత్రం నుండి మరుసటి రోజు 1వ తేదీ ఉదయం వరకు శ్రీసిటీ పోలీసుల ఆధ్వర్యంలో తనిఖీలు పగడ్బందీ నిర్వహిస్తుంటామని తెలిపారు.

## అన్ని శాఖల డివిజన్ స్థాయి ప్రభుత్వ కార్యాలయం ఏర్పాటు చేయండి

**కుప్పం, మేజర్‌న్యూస్:**

కుప్పంలో అన్ని శాఖల డివిజన్ స్థాయి ప్రభుత్వ కార్యాలయలు,అధికారులు కుప్పం నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేయాలని కడ పీడీ వినతి పత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్, చెక్కునత్తం మణి, సర్పంచ్ జె.కే.సంతోష్, బాలు పాల్గొన్నారు.



# ఆహార శాఖ అధికారులమంటూ అక్రమ వసూళ్లు

- రేణిగుంట పలు హెూటళ్లలో నానా హంగామా
- పంచాయతీ కార్యాలయం ముందు స్థానికులు నిరసన
- నిందితులను పట్టుకున్న పంచాయతీ అధికారులు

**రేణిగుంట, మేజర్‌న్యూస్ :** రేణిగుంటలో ఐఎఫ్ఎస్ఎం ఆహార శాఖ. యాజమాన్య ఆహార శాఖ అధికారులు అంటూ పట్టణంలోని హెూటళ్లపై తనిఖీలు చేపట్టి పలు హెూటల్లో పరిశుభ్రత లోపము, సిబ్బంది అపరిశుభ్రత, వంటశాల అపరిశుభ్రత అంటూ హడావిడి చేసి హెూటల్ యజమానిపై కంగారు పడే విదంగా వ్యవహరిస్తూ నానా హంగామ సృష్టించారు. ఈ సతంగం అంతా గ్రహించిన కొందరు స్థానికులు రేణిగుంట గ్రామపంచాయతీ కార్యదర్శికి





ఫిర్యాదు చేయడంతో అక్రమ వస్తువులు పాల్పడేవారిని పంచాయతీ కార్యాలయంలో నిర్బంధించారు. అనంతరం వారి వద్ద నుంచి రసీదు పుస్తకాలు రూ.15,000 స్వాధీనం చేస్తున్నారు. అనంతరం వారిని పంపివేయడంతో ఆగ్రహించిన స్థానికులు, పలు హెూటల్ యజమానులు ఇలాంటి అక్రమ వసూళ్ల దారులను ఎలా విడిచిపెడతారంటూ పంచాయతీ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై పంచాయతీ మనీని వివరణ కోరగా ఘటన నా దృష్టికి వచ్చింది వారి సంబంధిత అధికారులు జిల్లా ఆహార శాఖ అధికారి రామారావు, రాష్ట్ర ఆహార శాఖ అధికారి దాసు వారితో సంప్రదించాం. పూర్తి వివరాలు సేకరించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# పిజిఆర్ఎస్‌కు 169 అర్జీలు : కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా సచివాలయం లోని గ్రీవెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్ హిమ వంశీ, డిఆర్ఓ కె. మోహన్ కుమార్, ఆర్‌డిఓ శ్రీనివాసులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టి అధికారులు పని చేయాలని, ప్రతీ అర్జీకి అర్థవంతమైన సమాదానం ఇస్తూ పరిష్కరించాలని ప్రతీ అర్జీని ఆడిటింగ్ చేయడం జరుగుతుందని, ప్రజల నుండి అందే ప్రతి అర్జీని త్వరితగతిన పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్థవంత మైన సమాధానాలు ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కార ప్రగతిని ప్రతివారం సమీక్షించడం జరుగుతుందని, అర్జీలు రీ-ఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణాలను వివరించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిద శాఖలకు సంబందించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ బడులు తీర్చిదిద్దండి

- పాఠశాలల నిర్వహణ కమిటీ సభ్యుల శిక్షణ తరగతుల కార్యక్రమంలో
చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే గురజాల జగన్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులదేనని తెలియజేశారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్. ఆధునిక విద్యా విధానాలను పాటించి, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని వారు సూచించారు.సోమవారం చిత్తూరు బివిస్ కన్నన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యుల శిక్షణ తరగతుల కార్యక్రమానికి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ముఖ్య అతిథులుగా హాజరై.., స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యుల కర్తవ్య నిర్వహణ పై అవగాహన కల్పించారు. అంతకుముందు బివిస్ కన్నన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణానికి చేరుకున్న ఎంపీ, ఎమ్మెల్యేలకు ఎస్ ఎం సి చైర్మన్ నాగేంద్ర, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తులసి బాబు, అధ్యాపకులు, విద్యార్థులు ఘనస్వాగతం పలికారు.జ్యోతి ప్రజ్వలనతో పాఠశాలల నిర్వహణ కమిటీ సభ్యుల శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ.. విద్యా విధానమే అన్నింటికీ మూలమన్నారు. ఈ నేపథ్యంలో విద్యా విలువలను మరింతగా పెంపొందించే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు విద్యా విధానంలో విప్లవాత్మక మార్పులను తీసుకొస్తున్నారని ఆయన చెప్పారు. అయితే అన్ని సౌకర్యాలు కలిగిన ప్రభుత్వ బడుల ప్రాధాన్యతను, వాటి గొప్పతనాన్ని నేటి తరం విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు గుర్తించకపోవడం బాధాకరమన్నారు. 75 ఏళ్ళ చరిత్ర కలిగిన ప్రభుత్వ బడుల మనుగడ ఎందుకు ప్రశ్నార్థకంగా మారింది..,? దీనికి కారణం ఎవరు..? అన్న విషయాలు ప్రస్తుతం చర్చ నీయాంశంగా మారాయన్నారు. దీని పై ఇటు తల్లిదండ్రులు అటు అధ్యాపకులు దృష్టి సారించి,విలువలతో కూడిన విద్యను బోధిస్తూ.., విద్యార్థుల ఉన్నతకి పాటుపడుతున్న ప్రభుత్వ విద్యాసంస్థలకు పూర్వ వైభవాన్ని తీసుకురావాలని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ పిలుపునిచ్చారు. స్మార్ట్ ఫోన్లకు పిల్లలను దూరం చేయాలని చెప్పిన ఎంపీ దగ్గు మళ్ల ప్రసాదరావు. ఆధునిక పద్ధతులను పాటించి, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని, విద్యార్థుల ఉజ్వల భవితకు పునాది వేయాలని తెలియజేశారు. విద్యార్థులు పెడదోవ పట్టకుండా క్రమశిక్షణగా పెంచాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులదేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత లక్ష్యంతో ఏర్పాటు చేసిన స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యుల శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన టీచర్లు, పేరెంట్స్ని కోరారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ .. ప్రభుత్వ బడులే సమాజాభివృద్ధికి ఆనవాళ్ళన్నారు. చిత్తూరులోని బివిస్ కన్నన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎందరో విద్యార్థుల ఉన్నతకి బాటలు వేసిందనీ గుర్తు చేశారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యనభ్యసించిన వారంతా ఉన్నత శిఖరాల అధిరోహించారని చెప్పారు. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించి, ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆశయాలను నెరవేర్చాలని ఎమ్మెల్యే గురజాల సూచించారు. చూడ చైర్ పర్సన్ కట్టారి హేమలత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తుందని, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దుతుందని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు మేయర్ అముద, ఏ.పి.ఉమెన్ కార్పోరేషన్ మాజీ మెంబర్ వై.వి.రాజేశ్వరి,ఎం.ఈ.వోలు సెల్వరాజ్, మోహన్, పాఠశాలల అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.






# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 284 అర్జీలు : కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, (పి జి ఆర్ ఎస్ ) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు గడువు లోపు సంతృప్తి స్థాయిలో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా కలెక్టర్ అర్జీదారులకు గౌరవ ప్రదంగా కుర్చీ ఏర్పాటుతో వారి సమస్య లను సావధానంగా వింటూ అర్జీలు స్వీక రించారు. జిల్లాలోని డివిజన్, మండల స్థాయి వరకు ఆర్డీవోలు తాసిల్దారులు, ఎంపిడిఓ లు తదితర అధికారుల వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానంతో అర్జీదారుల సమస్యలపై అధికారులతో అక్కడికక్కడే వర్చువల్ విధానంలో మాట్లాడి పరిష్కారం చూపు తున్నారు. ఈ సందర్భంగా పీ జి ఆర్ ఎస్ అర్జీలను నిర్దేశిత గడువు లోపు పరిష్కరించాలి అని, పెండింగ్ అర్జీలను నిర్ణీత గడువులోగా అర్థవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, డి ఆర్ ఓ నరసింహులు, తదితర అధికారులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో అర్జీదారులకు రసీదులు అందించారు.



**శాఖల వారీగా అర్జీల వివరాలు:** రెవెన్యూ -148, పంచాయతీ రాజ్ -90, మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ పబ్లిక్ హెల్త్ - 3, ఎం ప్లాయి అండ్ ట్రైనింగ్ -2 , తుడా -2, పశుసంవర్ధక శాఖ - 1, సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ -7, పోలీస్ శాఖ -5, ఏపీఎస్ ఆర్టీసీ -1, రూరల్ డెవలప్మెంట్ -4, హౌసింగ్ -2, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ -2, నేషనల్ హైవేస్ -2, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ -7, స్కూల్ ఎడ్యుకేషన్ -2, రూరల్ వాటర్ సప్లై -2, అగ్రికల్చర్ -1, ఎండోమెంట్ -1 కోపరేటివ్ సొసైటీ -1, ఆధార్ -1 వెరసి మొత్తం 284 వినతులు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరు వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# రాత్రికి కృష్ణాపురం జలాశంలో గేట్లు ద్వారా నీటి విడుదల

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని అమ్మపల్లి పంచాయతీలో ఉన్న కృష్ణాపురం జలాశయాం నీరుఎక్కువగా రావడంతో రాత్రి 9 గంటల పైన గేట్లు ద్వారా నీరుని విడుదల చేయనున్నట్లు కృష్ణాపురం జలాశయం అధ్యక్షులు అన్నామలై తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలాశయంలో నీరు ఎక్కువగా వస్తుండడంతో నీటిని రాత్రి 9 గంటల పైన గేట్లు ద్వారా నీటిని విడుదల చేయడం జరుగుతుందని, పరిసర ప్రాంతాలపదలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఇటు ఆంధ్ర పోలీసులు తమిళనాడు పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జలాశయాన్ని జల వనరుల శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు.



# పత్రికలు సమాజాభివృద్ధికి దోహద పడాలి

**-ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్‌రావు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**
**- సమాజ అభివృద్ధిలో నాలుగో స్తంభం లాంటిది పత్రికలు**
**కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ మణికంఠ చందోలు**

**చిత్తూరు బ్యూరో మేజర్‌న్యూస్:** పత్రికలు సమాజాభివృద్ధిలో కీలక భూమికను పోషించి సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గు మళ్ళ ప్రసాదరావు, చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ లో పేర్కొన్నారు. అదేవిధంగా పత్రికలు సమాజ అభివృద్ధిలో నాలుగవ స్తంభం లాంటిదని అలాంటి పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండి అభివృద్ధికి సహకరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు అన్నారు. సోమవారం నేటి దినపత్రిక సూర్య 2025 నూతన సంవత్సర క్యాలెండర్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మరియు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు, ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు, చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్లు ఆవిష్కరించారు. నేటి దినపత్రిక సూర్య రీజనల్ మేనేజర్ లక్ష్మీనారాయణ, బ్రాంచ్ మేనేజర్ సురేష్ బాబుల నేతృత్వంలో జిల్లా బ్యూరో లక్ష్మీపతి సూర్య పత్రిక పాత్రికేయులు లతో కలిసి నూతన సంవత్సర క్యాలెండర్ను అతిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే దగ్గు మల్ల ప్రసాదరావు, గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ నేటి దినపత్రిక సూర్య పత్రిక రంగంలో మరింత అభివృద్ధి చెందాలని ఇలాంటి నూతన సంవత్సర క్యాలెండర్లను మరిన్ని ఆవిష్కరిస్తూ పత్రిక రంగంలో ప్రజలకు ప్రభుత్వానికి చేదోడు వాదోడుగా వెలగాలని సూచించారు. అలాగే నిజాన్ని నిర్భయంగా రాసి ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి, ప్రజా పాలకుల దృష్టికి తీసుకువచ్చే గురుతర బాధ్యతను పోషించాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పత్రికల పట్ల అపారమైన గౌరవాన్ని ఇస్తున్నారని అదేవిధంగా పత్రిక సమాజాభివృద్ధికి కృషి చేస్తున్నారని కూడా అన్నారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు మాట్లాడుతూ పత్రికలు సమాజాభివృద్ధిలో నాలుగవ స్తంభం లాంటిదని అలాంటి పత్రికలు నిజాన్ని నిర్భయంగా రాస్తూ ప్రజల ప్రభుత్వాల మన్ననలు పొందాలన్నారు. ఉన్నవి ఉన్నట్టు రాయాలని కేవలం పత్రిక ఉనికిని కాపాడుకోవడానికి చూడరాదని సూచించారు.

నేటి సమాజంలో జర్నలిజం పట్ల ప్రజల్లో పూర్తి అవగాహన ఉందని అలాగే జర్నలిస్టులకు మంచి గౌరవాన్ని కూడా అందిస్తున్నారని తెలిపారు. ఏదైనా వార్త సేకరించేటప్పుడు నిజానిజా లను స్పష్టంగా తెలుసుకొని రాయగలిగితే ఆ వార్త కు తగిన ప్రాధా న్యత సమాజంలో ఉంటుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ప్రభుత్వపరంగా పాత్రికేయులకు అందే అన్ని సౌకర్యాలను జిల్లాలో అందించేందుకు కృషి చేస్తామని అన్నారు . ఈ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ జి విద్యాధరీ , చిత్తూరు ఎమ్మెల్యే కార్యదర్శి కుమార్ స్వామి,నగరపాలక సంస్థ కో ఆప్షన్ సభ్యులు కోలా కిరణ్ కుమార్, పాత్రికేయులు ఉమాశంకర్, రఘునాథరెడ్డి, లక్ష్మయ్య, ఖాజా ఖాన్, ఫై రోజు బాషా, శ్రీనివాసులు, అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతను ఇవ్వండి : కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజల నుంచి వచ్చిన వినతుల పరిష్కారానికి ప్రాధాన్యతను ఇవ్వాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సుమారు 30 మంది వివిధ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతులు అందించారు. లీలా మహల్ కూడలిలోని శ్రీ కృష్ణదేవరాయ విగ్రహం చుట్టూ సుందరీకరణ చేయాలని, మహిళా మార్ట్ లిఫ్ట్ ను మరమ్మతులు చేయించాలని డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ కమిషనర్ ను కోరారు. అలాగే కే.కే.లే అవుట్ నందు పారిశుధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని, చింతలచేను రాముల వారి ఆలయం వద్ద యుడిఎస్ లైన్ సరిచేయాలని, ఎస్.టి.వి. నగర్ నందు బోరు మరమ్మతులు చేయించాలని, టి.డి.ఆర్. బాండ్లు ఇప్పించాలని, నెహ్రూ మున్సిపల్ గ్రౌండ్ నందు ఎగ్జిబిషన్ పెట్టడంతో పిల్లలు ఆదుకునేందుకు ఇబ్బందిగా ఉందని అనుమతుల మంజూరు ఆపు చేయాలని, కొంక చెన్నాయగుంట వద్ద గల సాయి విష్ణు లేఔట్ కు దారి కల్పించాలని, కొండా రెసిడెన్సీ అపార్ట్మెంట్ వద్ద సిమెంట్ దుకాణంలో జబ్బులు వస్తున్నాయని, ఆ దుకాణం వద్ద ఉంటున్న కొంతమంది ఆకతాయిలు అటుగా వెళ్తున్న వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారు. చర్యలు తీసుకోవాలని, రాజన్న పార్కు లో నీటి సౌకర్యం కల్పించాలని, దక్షిణం వైపు తారు రోడ్డు వేయించాలని, వీధి కుక్కల బెడద తగ్గించాలని, రైతు బజారు వద్ద తోపుడు బండ్లు వలన ఇబ్బందిగా ఉంది పరిష్కరించాల కోరారని తెలిపారు. ఆయా విభాగాల అధికారులు వెంటనే సమస్యలు పరిష్కరించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాం సుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, రవి, వెటర్నరీ ఆఫీసర్ నాగేంద్ర, మేనేజర్ హాసిమ్, డి.ఈ.లు, ఏ.సి.పి. బాలాజి, సూపరింటెండెంట్లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.



## కాణిపాకం ఆలయంలో నూతన సంవత్సర ఏర్పాట్లును పరిశీలించిన ఆలయ ఈఓ

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయంలో 2025 జనవరి 1 వతేది బుధవారం ఆంగ్లం నూతన సంవత్సరం పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు సౌకర్యార్థం ఆలయంలో విస్తృతంగా జరుగుతున్న ఏర్పాట్లును ఆలయ ఈవో కె పెంచల కిషోర్ సోమవారం పరిశీలించారు. స్వామివారి వివిధ సుధురా ప్రాంతాల నుంచి తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా క్యూలైన్లు,పారిశుధ్యం,తాగునీటి తదితర ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆలయ ఈవో సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ.ఈవెంకటనారాయణ, దేవస్థానం ఏఈవోలు రవీంద్రబాబు, ధనంజయ, హరి మాధవరెడ్డి, కాణిపాకం ఎస్సై , సూపర్డెంట్లు ఏ.ఇలు తదితరులు పాల్గొన్నారు.






# స్పేస్ డాకింగ్ ప్రయోగాత్మక శాటిలైట్

**- పి.ఎస్ఎల్వి 'సి-60లో ప్రయోగించే**
**స్పేడెక్స్ ఉపగ్రహం ప్రత్యేకమైన ఉపగ్రహం**
**- శ్రీ చెంగాలమ్మ ఆలయంలో**
**ఇస్రో చైర్మన్ సోమనాథన్ పూజలు**

**సూళ్లూరు పేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో కాళంగి నది ఒడ్డున వెలసి ఉన్న శ్రీ చెంగాలమ్మను దర్శించు కునేందుకు ఇస్రో చైర్మన్ డాక్టర్ ' సోమనాథన్ సోమవారం ఆలయానికి విచ్చేశారు. వీరికి ఆలయ సహాయ కమిషనర్ ప్రసన్న లక్ష్మి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు జరిపించి అమ్మణ్ణి తీర్ధ ప్రసాదాలను అందజేశారు. ప్రతి ప్రయోగం చేపట్టే ముందు ఆలయానికి వచ్చి ప్రయోగాలు విజయ వంతం కావాలని ప్రత్యేక పూజలు అనంతరం ప్రయోగం చేపట్టడం ఆనవాయితీగా వస్తుంది. ఇందులో భాగంగా చైర్మెన్ సోమనాధన్ పి.ఎస్. ఎల్వి 'సి' 60 రాకేట్ ప్రయాగం విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పి.ఎస్ఎల్వి 'సి-60 లో ప్రయోగించే స్పేడెక్స్ ఉపగ్రహం ప్రత్యేకమైన ఉపగ్రహం అన్నారు. స్పేస్ డాకింగ్ ప్రయోగాత్మక శాటిలైట్ ఈ ప్రయోగంలో ప్రధాన భూమిక పోషిస్తాయి. ఈ ప్రయోగంలో మొదటి సారి రెండు ఉపగ్రహాలను డాకింగ్ ప్రదర్శనలో ప్రవేట్ కంపెనీకి చెందిన 24 పేలోడ్స్ అమర్చి నింగికి పంపడం జరుగుతుందని అన్నారు. 2025 జనవరిలో నా వి గౌషన్ సిరీస్ లో ఎన్.వి.యస్. 02 నావిక్ అనే శాటిలైట్ ను నింగికి పంపనున్నామని అన్నారు. మార్చి నెల లోపు జి యస్. ఎల్వి-సి 61 యమ్.కె. 3 ప్రయోగాలు చేపడతున్నట్లు తెలిపారు. అదే విధంగా యు 'యస్. దేశానికి చెందిన యన్ఐఎస్ఎఆర్ ' ఉపగ్రహం నింగిలోకి పంపేందుకు ఇస్రో శ్రీకారం చుట్టింది అన్నారు. గత ఏడాది కన్నా ఈ నూతన సంవత్సరం లో ఎక్కువ ప్రయోగాలు చేపడతామని తెలిపారు.



## శ్రీకాళహస్తి ప్రజలు ఆరోగ్యాలతో చెలగాటం!

**- తనిఖీలకు నోచుకోని పట్టణ హోటళ్లు- పట్టించుకోని ఫుడ్ ఇన్‌స్పెక్టర్**




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలో పలు హోటల్స్, పలు రెస్టారెంట్లను కల్తీ ఆహార పదార్థాలను వినియోగిస్తున్నారని విమర్శలు వ్యక్త మవుతున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణం హోటల్‌ల్లో నాణ్యత, శుభ్రత, సూచిక లేని ఆహారాన్ని ప్రజలకు అందిస్తూ నిలువునా దోచేస్తున్నారని విమర్శలు వ్యక్త మవుతున్నాయి. చాలామంది చికెన్ బిర్యానిలు. ఆహారం తిని వాంతులు చేసుకుని అస్వస్థతకు గురవుతున్నట్లు ప్రతినిత్యం వెలుగులోకి వస్తున్నది. ప్రధానంగా నిలువ ఉంచిన ఆహార పదార్థాలను, వాడిన నూనె మళ్ళీ మళ్ళీ వాడడం వల్లే ఇలా జరుగుతుందని విమర్శలు ఉన్నాయి. ఆధ్యాత్మిక క్షేత్రమైన శ్రీకాళహస్తిలో హోటల్స్ లో భక్తులను, ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారు. తనిఖీలు నిర్వహించాల్సిన ఫుడ్ ఇన్స్పెక్టర్ తిరుపతికే పరిమితమయ్యారునెలవారి మామూళ్లు ఇస్తుంటాం.. మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరని ధీమాతో హోటల్స్, రెస్టారెంట్స్, డాబాలు అందిన కాడికి దోచుకుంటూ ప్రజలు ఆరోగ్యాలను గుల్ల చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలు కోరుతున్నారు.

## పద్మశాలి ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ




**తిరుపతి ప్రెస్ క్లబ్,మేజర్ న్యూస్:** సోమవారం నగరంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ నందు జిల్లా పద్మశాలి ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం అసోసియేషన్ అధ్యక్షుడు పరంధామయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆయు ర్వేదిక్ నిపుణుడు డాక్టర్ భాస్కరరావు,తిరుపతి పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ సేపూరి రామ్మోహన్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారి చేతుల మీదుగా 2025వ సంవత్సర నూతన డైరీ మరియు క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షుడు వెంకట సుబ్బయ్య, మాజీ ప్రిన్సిపాల్ జింక లక్ష్మీనారాయణ, గోపాలస్వామి,డాక్టర్ ఆనంద్,అలాగే మహిళా సంఘం ఎంప్లాయిస్ అధ్యక్షురాలు వాణి,వివిధ శాఖల ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## మహిళలకు టైలరింగ్, నర్స్ ట్రైనింగ్‌పై ఉచిత శిక్షణ

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** స్థానిక తిరుచానూరు రోడ్డులోని నందమూరి తారక రామారావు నైపుణ్యాభివృద్ధి, మహిళా సాధికారత కేంద్రం (మహిళా ప్రాంగణం) నందు ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏపీ ఎస్ ఎస్ డి సి) సహకారంతో త్వరలో మహిళలకు ఫ్యాబ్రిక్ కట్టర్ (టైలరింగ్), జనరల్ డ్యూటీ అసిస్టెంట్ (నర్స్ ట్రైనింగ్) పై రెండు నెలల కాల వ్యవధి తో గల శిక్షణా కార్యక్రమాలను ఉచితంగా నిర్వహిస్తామని మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ డాక్టర్ ఫర్హానా సోమవారం ఓ ప్రకటన తెలిపారు. శిక్షణ తీసుకునే మహిళలు పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండి,18 నుండి 40 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండాలన్నారు. వారు తమ రేషన్ కార్డు,ఆధార్ కార్డు,విద్యార్హత సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో పాటు, మూడు ఫోటోలు తీసుకుని..ఆఫీస్ పనివేళల్లో జిల్లా మేనేజర్ను నేరుగా కలిసి సంప్రదించాలని ఆమె కోరారు.

## మన్నే ముత్తేరిలో రెవెన్యూ సదస్సు...



**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని మన్నే ముత్తేరి పంచాయితీ గ్రామ సచివాలయంలో సోమవారం తహసిల్దార్ ఎస్. నరసింహారావు ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో పంచాయితీలోని రైతుల సమస్యలను అర్జీల రూపంలో తీసుకుని మీ సమస్యలను పరిష్కరించాలన్నదే రెవెన్యూ సదస్సుల లక్ష్యమన్నారు. ఈ రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతే కాకుండా గ్రామంలో ప్రభుత్వ భూములు, శ్మశాన భూములు, దారులు, డొంకలు, ఎవరైన ఆక్రమించుకొంటే మా దృష్టికి తీసుకురావాలని వాటికి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటా మని తెలియ చేశారు. తదనంతరం రైతుల నుంచి అర్జీలను తీసుకోవడం జరిగింది. అనంతరం ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్నం భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మన్నే ముత్తేరి సర్పంచ్ ఎద్దల చిన్ని రాజ, మండల స ర్వేయర్ సందీప్, సచివాలయం సర్వేయర్ బాలాజి, సెక్రటరీ హారతి, వి ఆర్ 'ఓ ఉషా, వెంకటయ్య, రైతులు తది తరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోండి



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** ప్రజలు భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి అన్నారు. సోమవారం మండలంలోని పూడేరు గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.క్షేత్రస్థాయిలో భూ సమస్యలను,రెవెన్యూ తగాదాలను అరికట్టేందుకు అధికారులు గ్రామస్థాయిలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రజలు భూ సమస్యలు పరిష్కరించు కునేందుకు రెవెన్యూ సదస్సులో పాల్గొని వినతి పత్రాలు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో డిఐఒఎస్ హరోం హర రావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయి తేజ, వీఆర్వో రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నూతన మండల అధ్యక్షులుగా చిల్లకూరు తేజరెడ్డి



**తడ, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ నూతన మండల అధ్యక్షులుగా చిల్లకూరు తేజరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. శనివారం అక్కంపేట జైన్ మందిరం వద్ద బిజెపి నాయకులు సమావేశమయ్యారు. భారతీయ జన తా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాకాటి నారాయణరెడ్డి ఆదేశాలతో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో తడ మండలం బిజెపి అధ్యక్షులు ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఈ సందర్భంగా తేజరెడ్డి మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధిష్ఠానం, జిల్లా బిజెపి అధ్యక్షులు చంద్రప్ప తనపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతను అప్పగించినందుకు పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి కృషి చేస్తా అన్నారు. పార్టీ ఆదేశాలను అనుసరించి భవిష్యత్ కార్యాచరణ అమలు చేసి కేంద్ర ప్రభుత్వ పథకాలను కూటమి ప్రభుత్వం యొక్క ఆశయాలను ప్రజా క్షేత్రంలోకి తీసుకెళ్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందే విధంగా కృషి చేస్తానని పార్టీ సిద్ధాంతాలు అనుసరించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చిల్లకూరు తేజ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరని విజయ భాస్కర్ రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, రాచర్ల కృష్ణమూర్తి, గోపి ఆచారి పురుషోత్తం రెడ్డి, శంకర్, వెంకటమ్మ, రమేష్, ప్రేమ్, బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో డీజేలకు అనుమతి లేదు : డీఎస్పీ

**- అర్ధరాత్రి ప్రతినిత్యం వాహనాలు తనిఖీ**
**- మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి డిఎస్పి కె నర సింహమూర్తి సోమవారం ప్రత్యేక విలేకరుల సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ డిసెంబర్ 31వ తేదీ నుండి జనవరి ఒకటవ తేదీ నూతన సంవత్సరం రోజు అర్ధరాత్రి 1 గంట వరకు ఈవెంట్లు /కార్యక్రమాలు నిర్వహించ బోవు హోటళ్లు, ఫంక్షన్ హాళ్లు, ప్రైవేట్ స్థలాలు, క్లబ్‌లు సంవత్సర వేడుకలలో మత్తు పదార్థాలు, గంజాయి, డ్రగ్స్ లేదా నార్కోటిక్స్ సైకోట్రోపిక్ పదార్థాలను ఉప యోగించ కూడదు. అని తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణంలో ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రభుత్వం అనుమతించిన సమయం వరకూ మాత్రమే హోటల్ వారు మద్యాన్ని సరఫరా చేయాలి. ఎక్సజ్ శాఖ అగ్నిమాపక శాఖ వారి నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి. బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగి, ప్రజానికానికి ఎలాంటి ఇబ్బంది కలిగించరాదు. వారిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. నిర్వాహకులు విధిగా క్రింద పేర్కొనబడిన నియమ నిబంధనలను స్టార్ హోటల్స్, క్లబ్స్, బార్స్, కార్యక్రమాలు నిర్వహించే ప్రాంగణాలు ప్రవేశ ద్వారాలు వద్ద లోపల అందరికీ కనిపించే విధంగా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలి. మద్యం తాగి వాహనం నడిపితే 185 ఎంవీ చట్టం ప్రకారం వాహనాలు సీజ్, రూ. 10,000 లేదా 6 నెలల జైలు శిక్ష, డ్రైవింగ్ లైసెన్స్ 03 నెలలు అంతకంటే ఎక్కువ కాలం లేదా శాశ్వతంగా లైసెన్స్ కెన్సెల్ చెయడం జరుగుతుంది. మైనర్లు వాహనం నడపకూడదు. మైనర్లు ఎవరూ వాహ నాలు నడపకుండా తల్లిదండ్రులు మరియు వాహన యజమానులు భాద్యత తీసుకోవాలి. ఎట్టి పరిస్థితుల్లో కూడా మోటార్ సైకిల్ పై ట్రిపుల్ రైడింగ్ వెళ్ళకూడదు. ద్విచక్ర వాహనాలు సైలెన్సర్‌లను తొలగించకూడదు శబ్ద కాలుష్యాన్ని నివారించాలి. వాహనాలను ఓవర్ స్పీడ్‌లో నడపడం, ప్రమాదకరమైన డ్రైవింగ్, బహిరంగ ప్రదేశా ల్లో రేసింగ్ చేయడం వంటివి ఎంవీ చట్టం ప్రకారం శిక్షార్హులవుతారు. అని తెలిపారు. శ్రీకాళహస్తి పరిధి లో నాయుడుపేట హైవే. అండ్ సర్వీసు రోడ్. పిచ్చాటూర్ రోడ్. చెన్నై రోడ్. శ్రీకాళహస్తి పట్టణం నాలుగు మాడవీధులు. ఆర్టీసీ బస్టాండ్. తిరుపతి రోడ్. ప్రతి వీధిలో మా పోలీస్ సిబ్బంది క్షుణ్ణంగా పరిశీలించి వాహనాలు తనిఖీ చేస్తారు. వాహనదారులు తగిన జాగ్రత్తలు తీసుకొని ప్రయాణం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణం సీఐ. టూటౌన్ సిఐ పాల్గొన్నారు.

## న్యూ ఇయర్ వేడుకల్లో నిబంధనలు పాటించాలి



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని, నిబంధనలు పాటించకుండా సమస్యలు సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్సై కె.నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 31న మద్యం అతిగా తాగడం, వాహనాలపై ఓవర్ స్పీడ్‌గా వెళ్లడం, ప్రజలకు ఇబ్బందులు కలిగించడం వంటివి చేయరాదన్నారు. మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని కోరారు. మండల వ్యాప్తంగా డిసెంబర్ 31 రాత్రి ప్రతి గ్రామంలో పోలీసులు నిఘా ఉంటుందన్నారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి వేడుకలను నిర్వహించుకోవాలని సూచించారు. యువత మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## మాల మహా గర్జన



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణం లోని బి ఎం ఎస్ క్లబ్ ఆవరణంలో మాల మహాగర్జన సమావేశం సోమ వారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఆంధ్ర తెలంగాణ కర్ణాటక రాష్ట్రాల నుండి పలువురులు విచ్చేశారు. అంబేద్కర్ భవనం నుండి ర్యాలీగా బయలుదేరి ఎంపీడీఓ ఆఫీస్ సర్కిల్ నందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అక్కడ నుండి ర్యాలీగా బయలుదేరి బిఎంఎస్ క్లబ్ ఆవరణంలో ఏర్పాటు చేసి మాల మహ గర్జన సభకు చేరుకున్నారుఈ సభకు ముఖ్య అధ్యక్షులుగా మాజీ వైసీపీ ఎంపీ రెడ్డప్ప అధ్యక్షత వహించారు ఆయన మాట్లాడుతూ వర్గీకరణ బిల్లుకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ఉద్యమించాలన్నారు రాజ్యాంగ సృష్టికర్త అయిన అంబేద్కర్ మనకు దేవుడు అన్నాడు ఆయన దయవల్లనే మనకు రిజర్వేషన్లు వచ్చాయని ఆ మహానుభావుడిని ఎస్సీ ఎస్టీలే కాకుండా బడుగు బలహీన వర్గాలు కూడా ఎల్లవేళలా గుర్తుంచుకోవాలన్నారు.

## సేఫ్టీ అండ్ సెక్యూరిటీతో 199కే ఫ్యామిలీ అండ్ యూత్ ఎంటర్టైన్మెంట్

**-తుమ్మలగుంట గ్రౌండ్లో ఆర్గానిక్ వేలో విందు వినోదాలు**
**-యోధా ఎంటర్టైన్మెంట్ పిలుపు**

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** స్థానిక తుమ్మలగుంట మైదానంలో డిసెంబర్ 31వ తేదీ(మంగళవారం) రాత్రి కేవలం ఒకరికి 199 రూపాయల టికెట్ ధరతో నాన్ ఆల్కహాలిక్‌తో ఫ్యామిలీ అండ్ యూత్ ఎంటర్టైన్మెంట్ ప్రధానంగా న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ ను



నిర్వహిస్తున్నట్లు యోధా ఎంటర్టైన్మెంట్ ఎండి బివిఆర్. యోగేష్ పిలుపునిచ్చారు.సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో మీడియా ముందు యోధా టీం మెంబర్స్ రాహుల్, ఆసిఫ్,పూర్ణ తదితరులతో కలిసి యోగేష్ మాట్లాడుతూ.. పోలీసు శాఖ తిరుపతి జిల్లా ఎస్పి ఆదేశానుసారం మంగళవారం రాత్రి 7 గంటల నుండి 12:30 గంటల వరకు ఈ వేడుకలను జరుపుతామన్నారు. ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి దాలర్స్ దివాకర్ రెడ్డి పూర్తి సహకారంతో జరుగుతున్న ఈ ఈవెంట్ కు తిరుపతి జిల్లా చుట్టుపక్కల ప్రాంతాల నుండి దాదాపు పదివేల మంది పాల్గొననున్నట్లు వెల్లడించారు. టికెట్లకు 9133233367/ 9133233368 నెంబర్లను సంప్రదించాలని కోరారు.లేదా తుమ్మలగుంట స్టేడియం వద్ద ఉన్న తమ కౌంటర్ మరియు మంగళం రోడ్డు,డీ మార్ట్ సమీపంలోని సెల్ పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న తమ యోధ కార్యాలయంలో టికెట్లను నేరుగా పొందవచ్చునని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## అందరూ సంతోషంగా ఉండాలి.. అందులో పోలీసు ఉండాలి

**- సూళ్లూరుపేట ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సిఐ పి మురళీకృష్ణ**



**తడ, మేజర్‌న్యూస్:** నూతన సంవత్సర వేడుకలను ప్రజలకు ఇబ్బందికరంగా కలగజేస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ పి. మురళీకృష్ణ అన్నారు. సోమవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర సందర్భంగా అందరూ సంతోషంగా ఉండాలి అందులో పోలీసు ఉండాలని, ముందుగా సూళ్లూరుపేట ప్రజలందరికీ నూతన శుభాకాంక్షలు తెలియజేశారు. 31వ తేదీ రాత్రి సమయంలో రోడ్లమీద గుంపులు గుంపులుగా తిరగడం, మోటార్ సైకిల్ తో పెద్ద పెద్ద శబ్దాలు చేస్తూ, మద్యం తాగి ఇతరులకు ఇబ్బంది కలిగించడం ,రోడ్లమీద కేకులు కట్ చేయడం నిషేధించడం జరిగిందన్నారు. నూతన సంవత్సర వేడుకల్లో డీజే , అసభ్యకర నృత్యాలకు అనుమతులు లేవని వెల్లడించారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సూళ్లూరుపేట సర్కిల్ పరిధిలో పలుచోట్ల చెక్ పోస్టులను ఏర్పాటు చేశామని, 31వ తేదీ అర్ధరాత్రి పోలీసు గస్తీ ముమ్మరం చేస్తామని డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించి కేసులు నమోదు చేస్తామని అన్నారు. కావున ఈ నూతన సంవత్సరాన్ని మీ కుటుంబ సభ్యులతో కలిసి సరదాగా జరుపుకోవాలని కోరారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయకూడదని అన్నారు ఈ సంవత్సరం తిరుపతి జిల్లాలో హెల్మెట్ ధరించకపోవడం వల్ల సుమారు 450 మంది యాక్సిడెంట్లలో మరణించారని తెలిపారు. ఈ నూతన సంవత్సర సందర్భంగా మండల ప్రజలు తప్పకుండా పోలీసులకు సహకరించాలని కోరారు. సిఐతో పాటు ఎస్సై వి బ్రహ్మనాయుడు వున్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ

**నాయుడుపేట టౌన్, మేజర్‌న్యూస్:** 2025 నూతన క్యాలెండర్, డైరీలను నాయుడుపేట ఎంపీడీవో సురేష్ బాబు ఆవిష్కరించారు. ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయుడుపేట తాలూకా యూనిట్ నందు నూతన సంవత్సరం సందర్భంగా 2025 నూతన క్యాలెండర్ డైరీను మండల ప్రజా పరిషత్ లో సోమవారం మండల అభివృద్ధి అధికారి కే సురేష్ బాబు చేతుల మీద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వి



దేవ ప్రసన్న కుమార్, విశ్రాంతి పరిపాలనాధికారి కె రవిబాబు, పరిపాలనాధికారి సిహెచ్ కుసుమాంబ సీనియర్ సహాయకుల కె. శ్రీనివాసులు, జూనియర్ సహాయకులు కె. దిలీప్ చక్రవర్తి, జిల్లా ఈసీ నెంబర్ కె. ఆనంద కుమార్, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## శివయ్య భక్తులకు ప్రసాదం పంపిణీ

**- శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనానికి వచ్చే భక్తులకు శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం భక్తులకు ప్రసాదం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకృష్ణ చాటబల్ టెస్ట్ వ్యవస్థాపకులు మల్లెంబాకం ముని కృష్ణారెడ్డి మాట్లాడుతూ పూర్వజన్మ సుకృతం ఉండి శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో మనం శివయ్య పాదాల చెంత జన్మించామని అటువంటి పుణ్యక్షేత్రంలో శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేయటం తద్వారా ప్రతి ఒక్కరు భగవద్గీత చదవాలని సదుద్దేశంతో భగవద్గీత అమూల్యమైన గ్రంథాలను ఉచితంగా భక్తులకు పంపిణీ చేయడం శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేయడం వంటి కార్యక్రమాలు చేయటం చాలా ఆనందంగా ఉందని శ్రీకృష్ణ చారిబుల్ ట్రస్ట్ సభ్యులు సహాయ సహకారాలు ఎంతో ఉన్నాయన్నారు ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జ్ఞానమ్మ వారి మధు రెడ్డి. మాజీ బోర్డు నెంబర్లు సున్నపు లక్ష్మీపతి రెడ్డి. అత్యంజేరి బాలాజీ. వన్నె కుల క్షత్రియ నాయకులు చింతకాయల సుధాకర్ రెడ్డి. జగదీష్ రెడ్డి. షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్కూల్లు వద్ద నాసిరకమైన తినబండారాలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని వెంకటగిరి బస్టాండ్ ఎదురుగా ఉన్న జడ్పీ హైస్కూల్ ఆవరణలో ఈగలు, దోమలు వాలిన తినుబండరాలు విక్రియాలు జరుగుతున్నాయి. అవి తిని అనారోగ్య పాలవుతున్న విద్యార్థిని విద్యార్థులు, చోద్యం చూస్తున్న జడ్పీ హైస్కూల్ సిబ్బంది, ఇదే



తరహాలో శ్రీకాళహస్తి పట్టణం పలు ప్రైవేట్ విద్యాసంస్థలు ఆవరణలో నాసిరికమైన తినబండరాలు అమ్ముతున్నారని. వాటిని వెంటనే అరికట్టాలని పిల్లలు తల్లిదండ్రులు కోరుతున్నారు.

## రైతులు నత్రజని ఎరువులను మోతాదులో వాడాలి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** మండలంలోని తొండమనాడు గ్రామంలో సోమవారం రైతులతో కలిసి శ్రీకాళహస్తి వ్యవసాయ సహాయ సంచాలకులు రమేష్ రెడ్డి వ్యవసాయ పంట పొలాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరి పంట పై చీడపీడలు ఆశించాయన్నారు. వరి పంటకు ఆశించిన ఉల్లికోడు నివారణ కొరకు ఎకరానికి ఫ్యూర్డన్ 3 గులికలు ఎనిమిది నుంచి పది కిలోలు వాడుకోవాలని రైతులకు తెలిపారు. వరి పైరుకు రైతులు యూరియా లాంటి నత్రజని ఎరువులు ఎక్కువగా వాడుతుంటారన్నారు. యూరియాను తగు మోతాదులో మాత్రమే వాడాలన్నారు. యూరియా ఎక్కువగా వాడడం వల్ల వరి పంటకు తెగుళ్లు ఎక్కువగా ఆశిస్తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**పూతలపట్టు మేజర్‌న్యూస్:** మండలంలోని పి కొత్తకోట ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర బెంగళూరు–నాయుడుపేట రహదారిలో రోడ్డు ప్రమాదం జరిగింది ఈ ప్రమాదంలో పి రూప (27) మృతి చెందింది పోలీసులు సమాచారం మేరకు పాకాల మండలం చెన్నూగారిపల్లి కి చెందిన యువతి అమర్ రాజా ఫ్యాక్టరీలో విధులు నిర్వహిస్తుంది చెన్నూగారిపల్లి సోమవారం ఉదయం 5 గంటలకి స్వగృహం నుండి రూప ఆమె భర్త ఇద్దరూ ద్విచక్ర వాహనంలో కొత్తకోటకి చేరుకొని అమర్ రాజా బస్సు కోసం రోడ్డు దాటుతుండగా లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే



మృతి చెందింది పోలీసులు మృతదేహాన్ని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి పోస్టుమార్టంకి తరలించారు. పూతలపట్టు సీఐ కృష్ణమోహన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**స్థానికులు విజ్ఞప్తి:** బెంగళూరు –నాయుడుపేట జాతీయ రహదారి పి కొత్తకోట ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో రోడ్డుపై అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. జాతీయ రహదారి అధికారులు విద్యుత్ లైట్లు, సీసీ కెమెరాలు అమర్చాలని స్థానికులు కోరుతున్నారు.

# నగరి మున్సిపాలిటీ పరిధిలో వర్కర్స్ కాలనీ ఏర్పాటు చేయాలి

**నగరి, మేజర్ న్యూస్:** నగరి మున్సిపాలిటీలో పని చేయు శానిటేషన్, మరియు ఇంజనీరింగ్ కార్మికులకు నగరి మున్సిపాలిటీ పరిధిలో వర్కర్స్ కాలనీ ఏర్పాటు చేయాలి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేయాలి. ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య డిమాండ్ చేశారు. నగరి మున్సిపాలిటీ పార్టీలో పనిచేయు మున్సిపల్ కార్మికులకు ఇంటి స్థలాలు కేటాయించి పక్కా గృహ నిర్మాణాన్ని నిర్మించి ఇవ్వాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మురళి అధ్యక్షతన కమిషనర్‌కి మున్సిపల్ చైర్మన్ కి ఏఐటియుసి ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీల్లో కార్పొరేషన్లలో పనిచేసేటువంటి కార్మికులకు కాలనీ ఏర్పాటు చేసి ఇవ్వడం జరిగింది. మన నగరి మున్సిపాలిటీ పరిధిలో అనేక సందర్భాల్లో అధికారులకు దృష్టికి గత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన వారికి న్యాయం జరగలేదు. కావున కొత్తగా నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు భూమి ఇంటి స్థలాలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. గతంలో జగనన్న కాలనీలో కూడా కార్మికులకు న్యాయం జరగలేదు ఇప్పటికైనా ఈరోజు జరిగే కౌన్సిల్లో తీర్మానం చేసి కార్మికులకు ఇంటి స్థలాలు కేటాయించాలని వర్కర్స్ కాలనీ ఏర్పాటు చేస్తే అత్యవసర పరిస్థితుల్లో పనులు చేసే



దానికి కూడా రావడానికి ఇబ్బంది లేక ఉంటుంది. కావున అధికార యంత్రాంగం ఆ విధంగా వర్కర్స్ కాలనీ ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌కి మున్సిపల్ చైర్ పర్సన్‌కి వైస్ చైర్మన్లు కౌన్సిలర్లు అందరికీ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ చైర్పర్సన్ మాట్లాడుతూ కచ్చితంగా కౌన్సిల్లో మాట్లాడతామని స్థలాలు ఎంపిక చేసుకొని అర్హులైన వారికి ఇంటి స్థలాలు ఇచ్చే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు రాజేంద్ర, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మురళి నాగరాజు దీప సతీష్ చినరాజ్ జానకి రామన్ విమల శంకర్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన సంవత్సర డైరీ, క్యాలండర్ ఆవిష్కరించిన పెద్దిరెడ్డి

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజం పేట ఎంపీ వెంకట మిథున్ రెడ్డి చేతుల మీదుగా సిటీ మార్ట్, వాగ సూట్స్ హోమ్ స్టే క్యాలండర్, డైరీని ఆవిష్కరించారు. రొంపిచెర్ల మండలానికి చెందిన



వైఎస్ఆర్సీపీ నాయకులు ఊటుకూరి ప్రతాప్ రెడ్డి (ప్రవీణ్ రెడ్డి) తిరుపతిలోని రేణిగుంట రోడ్డు లో తిరుపతి సిటీ మార్ట్, వాగ సూట్స్ హోమ్ స్టే ను నిర్వహిస్తున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ఏర్పాటు చేసిన సిటీ మార్ట్, వాగ సూట్స్ హోమ్ స్టే క్యాలండర్, డైరీలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు బాలాజీ, తిమ్మారెడ్డి, కుమార స్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డెవలప్మెంట్ అథారిటీ నుడా చైర్మన్‌ని కలిసిన టీడీపీ నాయకులు

**నాయుడుపేటరూరల్, మేజర్‌న్యూస్:** నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ నుడా చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగు



దేశం పార్టీ యువ నాయకులు గూడూరు సుధీర్ రెడ్డి, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు అవధానం సుధీర్, పార్టీ యువ నాయకులు చెన్నారెడ్డి సుబ్బారెడ్డి కలిశారు.

## పూతలపట్టు వీఆర్ఓ కార్యవర్గం ఏకగ్రీవం

**పూతలపట్టు మేజర్‌న్యూస్:** మండల తహశీల్దార్ కార్యాలయంలో పని చేస్తున్న వీఆర్ఓలను తన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా



ఎన్నుకున్నారు. పూతలపట్టు విఆర్ఓ అధ్యక్షుడిగా కొత్తపల్లిబాబ (ఎం బండపల్లి), ఉపాధ్యక్షులు మంజునాథ (గొడుగుచింత),కార్యదర్శి శోభరాణి (అయ్యప్పగారిపల్లె). కోశాధికారిగా మాధవి(చిటీపిరాళ్ల) లను ఎన్నుకోవడం జరిగింది.

## జాతీయ స్థాయి బీచ్ గ్రాప్లింగ్ పోటీలకు పల్లం విద్యార్థి

**ఏర్పేడు, మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా కృష్ణలంక కృష్ణానది ఒడ్డున రాష్ట్ర గ్రాప్లింగ్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి బీచ్ గ్రాప్లింగ్ పోటీలు నిర్వహించిన పోటీలలో ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్టుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లం 9వ తరగతి విద్యార్థి మునికుమార్ 30 కిలోలు విభాగంలో ప్రాతినిధ్యం వహించి రాష్ట్రస్థాయిలో బంగారు పతకం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని ప్రధానోపాధ్యాయులు టీ ఆనంద్ తెలియజేశారు. జాతీయ బీచ్ గ్రాప్లింగ్ పోటీలు జనవరి చివరి వారంలో ఉత్తరప్రదేశ్‌లో జరగనున్న గ్రాప్లింగ్ పోటీలకు మునికుమార్ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించనున్నారని ప్రధానోపాధ్యాయులు ఆనంద్ తెలిపారు. ముని కుమార్ గత సంవత్సరం కూడా ఉత్తరాఖండ్ లో హల్ద్వానిలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని స్వర్ణ పథకం సాధించాడని ప్రధానోపాధ్యాయులు టి. ఆనంద్ తెలియచేశారు. అలాగేఈ సంవత్సరం ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలలో కూడా పాల్గొన్నాడు. మునికుమార్ ని జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యేటట్లు తర్ఫీదు ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయిని పుష్పవాణిని ప్రధానోపాధ్యాయులు టీ ఆనంద్ ప్రత్యేకంగా అభినందనలు తెలియచేశారు. ఈ విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్ ఉపాధ్యాయులు కేవీ బాబు, రెడ్డెప్ప, వర్ణేశ్వరి, మెహర్ బాబు, ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి రమణ శిరీష, ప్రభాకర్ పాల్గొన్నారు.



## తెదేపా సభ్యత్వాల నమోదు వేగవంతం

**నాయుడుపేట రూరల్, మేజర్‌న్యూస్:** అన్నమేడు గ్రామంలో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, నియోజకవర్గ ఇంచార్జి, మాజీ పార్లమెంట్ సభ్యులు నెలవల సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు సోమవారం 500



సభ్యత్వాలు టార్గెట్‌గా సభ్యత్వాలు ప్రారం భించారు. మండలం టీడీపీ సీనియర్ నాయకులు బత్తిన బుజ్జి రెడ్డి, అన్నమేడు మాజీ ఎంపీటీసీ అరుసురు సుబ్బులయ్య, కుమా రుడు, టీడీపీ నాయకుడు, అరుసురు వెంకటేశ్వర్లు, మండల ఎక్స్‌వైస్ ఎంపీపీ, టిడిపి నాయకుడు రవి వర్మ, తదితరులు పాల్గొని సభ్యత్వ కార్యక్రమం వేగవంతం చేస్తున్నారు.

## కలెక్టర్ వీడియోకాన్ఫరెన్స్‌కు పలువురు మండలాధికారులు గైర్హాజరు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ వీడియోకాన్ఫరెన్స్‌కు మండల అధికారులు కొంతమంది డుమ్మా కొట్టారు. మండలం తహసిల్దార్ ప్రతి సోమవారం జరిగిన వీడియో సమావేశానికి మండల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలి అని మండల తాసిల్దార్ ఉత్తర్వులు జారీ చేశారు. అయినా మండల తాసిల్దార్ ఇచ్చిన ఉత్తర్వులు ప్రకారం కొంత మంది మండల స్థాయి అధికారులు హాజరు కాకుండా డుమ్మా కొట్టారు. వీళ్ళపైఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి. సమావేశానికి మండల విద్యుత్ శాఖ ఏఈ, పోలీస్ శాఖ, సామాజిక ఆరోగ్యకేంద్రం వైద్యులు, కత్తిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్, అటవీశాఖ అధికారులు డుమ్మా కొట్టారు.

# శెట్టిపల్లి భూ పరిష్కారానికి అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నాం

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్**

**భూసమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** దీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న శెట్టిపల్లి భూ సమస్యల పరిష్కార దిశలో చర్యలు చేపట్టామని, వచ్చే జనవరి నెల 5 నాటికి 4 లేఅవుట్లకు, సంక్రాంతి నాటికి రెండు లేఔట్ల ప్రొసీడింగ్స్ ప్రతులను లబ్ధిదారులకు అందిస్తామని, శెట్టిపల్లి భూ పరిష్కారానికి అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నామని ఎలాంటి అపోహలు వద్దని, శెట్టిపల్లి భూ సమస్య పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సంయుక్తంగా పేర్కొన్నారు. సోమవారం ఉదయం తిరుపతి నియోజకవర్గం శెట్టిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో తిరుపతి ఎంఎల్ఏ, మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ నారపు రెడ్డి మౌర్య, తహసీల్దార్ భాగ్యలక్ష్మి తదితర సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. శెట్టిపల్లి సాధన సమితి వారు, పలువురు ప్రజలు, సంఘాల నాయకులు శెట్టి పల్లి భూసమస్యలపై పలు అంశాలు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో ఈనెల 6వతేదీ నుండి వచ్చే నెల జనవరి 8వ తేదీ వరకూ 33రోజులు రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని, తక్కువలో తక్కువ అంటే 1.5 సెంట్లు ఇంటి స్థలాన్ని ఇవ్వడం జరుగుతోందన్నారు. కలెక్టర్ తాను బాధ్యతలు స్వీకరించినప్పటినుండి సుమారు నాలుగైదు సార్లు శెట్టిపల్లి భూ సమస్య పరిష్కారంపై పలుసార్లు సమావేశం అధికారులతో నిర్వహించామన్నారు. అలాగే గత కలెక్టర్ ప్రస్తుత ముఖ్యమంత్రి సెక్రటరీ ప్రద్యుమ్న ఈ మధ్యనే శ్రీకాళహస్తి నందు నిర్వహించి సమావేశంలో శెట్టి పల్లి భూ సమస్యల పరిష్కార దిశగా చర్చించడం జరిగిందని వారు దిశా నిర్దేశం చేశారని తెలిపారు. శెట్టిపల్లి భూములకు సంబంధించి మున్సిపల్ శాఖ రెవెన్యూ శాఖ రెండు శాఖల మంత్రులు, కార్యదర్శులు, జిల్లా కలెక్టర్‌గా తాను, ముఖ్యమంత్రి సెక్రటరీ కలిసి పది రోజులలో సంక్రాంతికి మునుపే సమావేశం నిర్వహించి ప్రతిపాదనలను క్యాబినెట్‌కు పంపుతామన్నారు. 12 పెండింగ్ లేఔట్లలో జనవరి 5వ తేదీ కల్లా నాలుగు లేఔట్ల ప్రొసీడింగ్స్ సంబంధిత లబ్ధిదారులకు అందిస్తామని, అలాగే మిగిలిన రెండు పెండింగ్ లేఅవుట్లను సంక్రాంతి నాటికి పూర్తి చేసి ప్రొసీడింగ్స్ అందిస్తామని తెలిపారు. జనవరి 30 నాటికి అధికారికంగా పేపర్ మీద లేఔట్ ప్లానింగ్ చేసి ప్లాట్లను లబ్ధిదారులకు చూపుతామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తిరుపతి జిల్లాకు వచ్చినప్పుడు శెట్టిపల్లి భూములకు సంబంధించిన సమస్యపై పరిష్కారానికి దిశా నిర్దేశనం చేశారని లేఅవుట్లను త్వరితగతిన చేయాలని సూచించారని గుర్తు చేశారు. అలాగే పలువురు శెట్టిపల్లిలో డ్రైనేజీ నిర్వహణ, పారిశుధ్యం, వీధి దీపాలు అంశాలపై సమస్యలు తెలపగా తిరుపతి మున్సిపల్ కమిషనర్‌ను పరిశీలించవలసిందిగా కలెక్టర్ సూచించారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ శెట్టిపల్లి సమస్య సుమారు 60 సంవత్సరాలపైగానే ఉన్న సమస్య అని 2014-19 సంవత్సరం మధ్యలో టిడిపి ప్రభుత్వం శెట్టిపల్లి భూములపై జీవో ఇవ్వడం జరిగిందని గుర్తు చేస్తూ, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ ప్రాంతాన్ని పరిశీలించారని ఇక్కడ సమస్యలు వారికి అవగాహన ఉందన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత శెట్టిపల్లి భూ సమస్య పరిష్కారానికి అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు. చిత్తశుద్ధి కలిగిన కలెక్టర్, అధికారులు ఉన్నారని ఇప్పటికే 1410 మందికి ఇంటి స్థలాలు 74.31 ఎకరాలు ఇచ్చారని, 248 మంది రైతులకు వ్యవసాయ భూములు 137.18 ఎకరాలు, 48 మందికి మెట్ట భూములు 46.55 ఎకరాలు ఇచ్చారన్నారు. ఈ సమస్య పరిష్కారానికి జిల్లా కలెక్టర్, రెవెన్యూ యంత్రంగం విశేష కృషి చేస్తున్నారన్నారు. శెట్టిపల్లి భూములు చాలా విలువైనవని ఇక్కడ జనాభా ఎక్కువగా ఉందని, శెట్టిపల్లి అభివృద్ధికి నారా లోకేష్ 147 ఎకరాలలో ఐటి హబ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాంన్నారు. తద్వారా భూముల విలువ పెరుగుతుందని, స్థానిక యువతకు మంచి ఉపాధి కలిగే అవకాశాలు ఉన్నాయన్నారు. శెట్టిపల్లి భూ సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి చిత్తశుద్ధితో పరిష్కారానికి చొరవ చూపుతున్నారన్నారు. అనంతరం ప్రజల నుండి కలెక్టర్, ఎమ్మెల్యే అర్జీలు స్వీకరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ అశోక్ రెడ్డి, ఆర్ఐ రామచంద్రరెడ్డి, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరి మృతి.. ఒకరి పరిస్థితి విషమం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని దుర్గసముద్రం బస్టాండ్ సమీపంలో గ్రామ ముఖ



ద్వారం వద్ద ఆదివారం రాత్రి సుమారు పదిగంటల సమయంలో చెంగయ్య(62 చౌడేపల్లి పలమనేరు ప్రధాన రహదారి నుండి తన స్వగ్రామమైన బండమీద పల్లికి నడుచుకొని వెళ్తండగా దుర్గసముద్రం ప్రధాన స్టేజ్ వద్ద బండమీద పల్లి వైపునుండి వచ్చిన కారు చెంగయ్యను బలంగా ఢీకొట్టినది. అతను కారుముందువైపు పడిపోగా సుమారు పది మీటర్ల వరకు ఈడ్చుకుంటూ వెళ్ళినది. ఆ క్రమంలో అతని కుడికాలు పూర్తిగా విరిగినది. అతను గట్టిగా కేకలు వేయగా చుట్టుప్రక్కల వారు వచ్చి చూసే సరికి చెంగయ్య రక్తపుమడుగులో పడి ఉన్నాడు. అతన్ని స్థానికులు ఆసుపత్రికి తరలించాలని 108కు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. 108 వచ్చే సరికి చెంగయ్య మృతి చెందారు. 108 సిబ్బంది పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు తెలియజేశారు. కాగా మృతదేహాన్ని గ్రామస్తులు స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ఉంచి ఉదయాన్నే పోస్టుమార్టం నిమిత్తం పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదం జరిగిన కోణంలో దర్యాప్తు ప్రారంభించి చాకచక్యంగా ప్రమాదానికి కారణమైన కారును ఎట్టకేలకు పట్టుకున్నారు. కారు ఓనర్ పచ్చినూలు సుబ్రమణ్యంను కారుతో సహా పట్టుకుని విచారించగా తన బంధువులు ఎవరో రాత్రి తన కారును తీసుకెళ్ళారని కుంటి సాకులతో తప్పించుకోవడానికి ప్రయత్నించారు. కారు నెంబర్ కేఏ 03 యన్.ఈ 2478గా గుర్తించారు.కారుపైన రక్తపు మరకలను గుర్తించి, సుబ్రమణ్యంను అదుపులోని తీసుకొని కేసునమోదు చేసి, విచారణ చేస్తున్నట్లు ఎస్సై నాగేశ్వర్ రావు తెలిపారు.

### ద్విచక్ర వాహనం కారు ఢీ.. ఒకరు మృతి మరొకరి పరిస్థితి విషమం

మండలంలోని చిన్నకొండామర్రి సమీపాన సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరి గాయపడినట్లు స్థానికులు తెలియజేశారు. స్థానికుల వివరాల మేరకు నిమ్మనపల్లి వైపు నుండి కీలపట్లకు చెందిన శివకుమారి(29) రెడ్డెప్ప(35)లు నిమ్మనపల్లి నుండి వేరుచనిగ కాయలు, టమాటాలు తీసుకొని ద్విచక్ర వాహనం ఏ.పి.03బి.జి.4076 నెంబర్ గల వాహనంలో స్వగ్రామమైన గంగవరం మండలం, కీలపట్లకు వస్తుండగా తిరుపతి నుండి కదిరికి వెళ్తున్న కారు నెంబర్ 24 బి.హేచ్ 6070 యన్ గల కారును ఢీ కొట్టినది.



ఈ క్రమంలో ద్విచక్రవాహనం నుజ్జు నుజ్జు అయింది. స్థానికులు పోలీసులకు, 108కు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన పోలీసులు క్షతగాత్రులను 108వాహనం ద్వారా మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు, రెడ్డెప్ప పరిస్థితి విషమంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా ఈ ప్రమాదంపై పోలీసులు కేసునమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగేశ్వర్ రావు తెలియజేశారు.

## శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు





**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, కేంద్ర సహాయ మంత్రి ప్రతాప్‌రావు జాదవ్, సుప్రీంకోర్టు మాజీ ప్రధాని న్యాయమూర్తి ఎన్వీ రమణలు వేర్వేరుగా దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపి విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితు లు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



### శ్రీవారిని దర్శించుకున్న ఇస్రో శాస్త్రవేత్తలు

వెంకటేశ్వర స్వామి వారిని ఇస్రో శాస్త్రవేత్తలు దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపి విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. పిఎస్ఎల్వీ సి60 న వ ం ా నా న ం శ్రీవారి పాదాల చెంత ఉంచి ప్రేత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానం తరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన తిరుపతి మేయర్ శిరీష

**తిరుపతి కల్చరల్, మేజర్‌న్యూస్:** తిరుపతిలో నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్‌ను తిరుపతి మేయర్ డాక్టర్ శిరీష మేయర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. సూర్య దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించడం తమకు ఎంతో సంతోషంగా ఉందని, పత్రిక మరింత అభివృద్ధి కావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సూర్య ఫోటోగ్రాఫర్ స్టాప్ ప్రవీణ్ కుమార్ స్టాప్ రిపోర్టర్ ఉమాపతి కలిసి ఆవిష్కరించారు



జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ
దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి
వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా
తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా
అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## శ్రీకాళహస్తి పట్టణం ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పరిశీలన

**– తెలుగుదేశం మహిళ నేత బొజ్జల బృందమ్మ**



శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్: పట్టణం లోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం పాఠశాల వసతులను తెలుగుదేశం మహిళా నేత బొజ్జల బృందమ్మ తనిఖీ చేశారు. పాఠశాలలో వసతలు గురించి ఉపాధ్యాయులను విద్యార్థులను అడిగి తెలుసుకున్నరు. విద్యార్థులు. ఉపాధ్యాయులు తెలిపిన తెలిపిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు.

## వీధి విక్రయదారులకు మద్దతుగా సిపిఐ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణం లోని కూరగాయలు మార్కెట్ ఎదురుగా ఉన్న వీధి విక్రయదారులకు న్యాయం చేయాలని సుప్రీం కోర్టు ఆదేశాలు మేరకు విక్రయదారులకు కనీస సదుపాయాలు కల్పిస్తూ. వారికి ప్రత్యామ్నాయంగా స్థలాలు చూపించాలని శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డికి సిపిఐ పార్టీ నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## గొబ్బెమ్మ గ్రామోత్సవం

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో ధనుర్మాసం సందర్భంగా గొబ్బెమ్మ ఉత్సవ విగ్రహాన్ని పలు రకాలు పుష్పాలతో శోభామయంగా అలంకరించి విశేష పూజల నిర్వహించి దీప దూప నైవేద్యాలు సమర్పించారు అనంతరం గొబ్బెమ్మ నగరోత్సవాన్ని కనుల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ అండ్ సి.ఎస్.ఓ నాగ భూషణం యాదవ్, ఏపీఆర్ఓ సుబ్రహ్మణ్యం యాదవ్. ఆలయ అధికారులు. సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.



## జిల్లా ప్రజలు సమస్యలు పరిష్కరించండి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా కలెక్టర్‌ను తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలగురవం బాబు అధ్యక్షతన జిల్లా కలెక్టర్‌ని కలిసి జిల్లాలో పలు సమస్యలను తెలియజేసి. ఆ సమస్యల పరిష్కారం కొరకు చొరవ చూపవలసినదిగా కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు వారు తెలిపిన సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ వాటిని వెంటనే పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త ఐరాల లోకేష్ రెడ్డి, రేణిగుంట మండల అధ్యక్షులు రాహుల్, చిరంజీవి, పూల రాణి పాల్గొన్నారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి



**పూతలపట్టు మేజర్‌న్యూస్:** మండలంలోని పి కొత్తకోట పంచాయతీ చవటపల్లి కి చెందిన పురుషోత్తం నాయుడు (45) ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో గుండెపోటుతో మృతి చెందాడు మృతుడి భార్య కాంతమ్మ ఇద్దరు కుమారులు పునీత్, హర్షవర్ధన్ ఉన్నారు. పురుషోత్తం నాయుడు చనిపోవడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆయన లేనిదే తీరని లోటుగా మారిందని కంటతడి పెట్టారు.

## ఒకరి పేరున గల భూమి వాళ్ళకు తెలియకుండానే ఇంకొకరికి పట్టాలు

**చౌడేపల్లి మేజర్ న్యూస్:** మండలంలో రెవిన్యూ సదస్సులు సోమవారంతో పూర్తి గా ముగిసాయి.ఐతే రెవిన్యూ సదస్సు లలో ఎక్కువ మోతాదు సర్వే కు సంబందించినవి,అలాగే అసైన్ మెంట్ భూములకు సంబందించిన పిర్యాదులు ఎక్కువ గా అందినట్లు సమాచారం.కొన్ని చోట్ల అసైన్ మెంట్ భూములు పట్టాదారు పాసుపుస్తకాలు ఒకరి పేరున గలవు.భూమి లో ఇంకొక్కరు గలరు.అంతే కాకుండా గతం లో ఇచ్చిన అసైన్ మెంట్ డి.ఫాం పట్టాను రద్దుపరచకుండా ఇంకొక్కరికి పట్టాలు ఇచ్చారని పిర్యాదులు అధికంగా వచ్చాయి.మా భూమిని ఆక్రమించుకున్నారని కూడా పిర్యాదులు వచ్చాయి.అంతే కాకుండా మా అసైన్ మెంట్ భూములను బలవంతముగా లాక్కున్నారని కూడా పిర్యాదులు అందాయని రెవిన్యూ సదస్సులలో గుసగుసలాడుకుంటున్నారు.ఒకరి పేరున గల డి.ఫాం పట్టాను ఎటువంటి రద్దుపరచినట్లు ముందస్తు నోటీసులు లేకుండా ఇంకొక్కరి పేరున మార్చివేస్తున్నారు.ఇలా మార్చడమే కాకుండా ఆర్.ఓ.ఆర్ అప్పీళ్ళు వెళ్ళండి అంటూ ఉచిత సలహాలు ఇస్తున్నారు.

## నూతన సంవత్సర వేడుకలను కుటుంబ సభ్యులతో సంతోషంగా నిర్వహించుకోండి

**- ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలి**
**- మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు తప్పదు**
**- తడలో నూతన సంవత్సర వేడుకల్లో చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు. ఎస్సై కె.కొండప్ప నాయుడు**



**తడ, మేజర్‌న్యూస్:** నూతన సంవత్సర వేడుకలను ప్రజలకు ఇబ్బందికరంగా కలగజేస్తే కఠిన చర్యలు తప్పవని తడ ఎస్సై కె . కొండప్ప నాయుడు అన్నారు సమావేశం ఏర్పాటు చేశారు. సోమవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 31వ తేదీ రాత్రి సమయంలో రోడ్లమీద గుంపులు గుంపులుగా తిరగడం, మోటార్ సైకిల్ తో పెద్ద పెద్ద శబ్దాలు చేస్తూ, మద్యం తాగి ఇతరులకు ఇబ్బంది కలిగించడం ,రోడ్లమీద కేకులు కట్ చేయడం నిషేధించడం జరిగిందని అన్నారు. నూతన సంవత్సర వేడుకల్లో డీజే , అసభ్యకర నృత్యాలకు అనుమతులు లేవని వెల్లడించారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై తడ మండల ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తడలో కాళహస్తి రోడ్డు , జీరో పాయిట్ వద్ద , బోడి లింగాలపాడు దగ్గర పోలీస్ స్టేషన్ వద్ద ఐదు చోట్ల చెక్ పోస్టులను ఏర్పాటు చేశామని, 31వ తేదీ అర్ధరాత్రి పోలీసు గస్తీ ముమ్మరం చేస్తామని డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించి కేసులు నమోదు చేస్తామని అన్నారు. కావున ఈ నూతన సంవత్సరాన్ని మీ కుటుంబ సభ్యులతో కలిసి సరదాగా జరుపుకోవాలని కోరారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయకూడదని అన్నారు ఈ సంవత్సరం తిరుపతి జిల్లాలో హెల్మెట్ ధరించకపోవడం వల్ల సుమారు 450 మంది యాక్సిడెంట్లలో మరణించారని తెలిపారు. అదేవిధంగా తడ మండల ప్రజలు ఇండ్ల వద్ద, దుకాణాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే మీకే మంచిదని కోరారు. ఈ నూతన సంవత్సర సందర్భంగా మండల ప్రజలు తప్పకుండా పోలీసులకు సహకరించాలని ఎస్సై కోరారు.

## కేంద్ర మంత్రి అమిత్ షాపై చర్యలు తీసుకోవాలి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ప్రపంచ మేధావి అన్ని వర్గాల ఆశా జ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను పార్లమెంటు సాక్షిగా అవమానపరిచేలా మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్ షాపై చర్యలు తీసుకోవాలని శ్రీకాళహస్తి వామపక్ష పార్టీలు నాయకులు డిమాండ్ చేశారు. అంబేద్కర్ పై అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేసి రెండు వారాలు కావస్తున్నా మోడీ ప్రభుత్వం ఎందుకు మౌనం వహిస్తుందో చెప్పాలని ప్రశ్నించారు. అమిత్ షా వ్యాఖ్యలు–మోడీ ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా శ్రీకాళహస్తి పట్టణం అంబేద్కర్ కూడలి వద్ద సీపీఎం. సిపిఐ నాయకులు సోమవారం ఆదోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి సంయుక్తంగా మాట్లాడుతూ అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలను కూటమి నేతలతో పాటు వైసీపీ నాయకులు ఎందుకు మాట్లాడటం లేదన్నారు. ఎన్నికలలో ఓట్ల కోసం అంబేద్కర్ పేరును వాడుకునే టీడీపీ. జనసేన. వైసీపీలు పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ కు అవమానం జరిగితే ఎందుకు మౌనం దాల్చారో చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచే అంబేద్కర్ రాజ్యాంగాన్ని హిందూత్వ రాజ్యాంగంగా మార్చేందుకు కుట్ర చేస్తున్న బీజేపీకి ఈ పార్టీలు పరోక్షంగా మద్దతిస్తున్నాయని మండిపడ్డారు. అమిత్ షాపై చర్యలు తీసుకునే వరకు అఖిలపక్ష పార్టీలు కూడా ఆందోళనల్లో పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. సీపీఎం, సిపిఐ ప్రాంతీయ కార్యదర్శులు గంధం మణి, జనమాల గురవయ్య, పెనగడం గురవయ్య, వెలివేంద్రం, ఉస్మాన్ బాషా, అన్వర్ బాషా, వేణు, వెంకటేష్, కోగిల మణి, లాల్ బాషా తదితరులు పాల్గొన్నారు.




## అంకాల పరమేశ్వరి ఆలయంలో అమావాస్య పూజలు



**కార్వేటి నగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మేజర్ పంచాయతీ డైట్ సమీపంలో ఉన్న శ్రీ అంకాల పరమేశ్వరి ఆదిపరాశక్తి అనుగ్రహంతో సోమవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమావాస్య సందర్భంగా గురిమెడ చెప్పబడును. కావున సంతానం లేని వాళ్ళు కుటుంబ సమస్యలు ఉన్నవాళ్లు అమ్మవారి అనుగ్రహం పొంద కోరుతున్నామని ఆలయ కమిటీ జగదీష్ అన్నారు.

## భూ సమస్యలు పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూసదస్సులను నిర్వహిస్తున్నామని కార్వేటినగరం తాసిల్దార్ నాగరాజు అన్నారు. రెవెన్యూ సదస్సులో భాగంగా మండలంలోని అన్నూరులో సోమవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఎక్కువ శాతం అనుభవంలో ఉన్న భూములను ఆన్‌లైన్ చేసుకోలేదని, అర్జీ రూపంలో తాసిల్దార్‌కు విన్నవించారు. అన్ని అర్జీలను పరిశీలించి ప్రజలకు రికార్డులు ప్రకారం భూములను ఆన్లైన్ చేయిస్తామని తాసిల్దార్ తెలిపారు. ఈ సదస్సులో 10 అర్జీలు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుందర్ రాజ్ ఆదాం డిప్యూటీ తాసిల్దార్ త్యాగరాజు,. మండల సర్వేయర్ బాబు, ఆర్ ఐ కిరణ్ కుమార్ సచివాలయ సిబ్బంది రైతులు ప్రజలు పాల్గొన్నారు.



## ఆత్మగౌరవం కోసం టీడీపీలో చేరండి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నాయకత్వంలో తెలుగుదేశం పార్టీలో చేరుదాం రండి అని తెలుగుదేశం పార్టీ, సాంస్కృతిక విభాగం, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, 13 వయూనిట్ ఇన్‌ఛార్జి నెమళ్ళూరు బుజ్జి పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి. నాయకత్వంలో క్లస్టర్ ఇన్‌ఛార్జి గెడిపూడి విజయకుమార్ ఆధ్వర్యంలో విజయవంతంగా జరుగుతోందని బుజ్జి తెలిపారు. తమ సొంత ఖర్చులను కొంత తగ్గించుకొని వంద రూపాయల సభ్యత్వ రుసుమును తామే చెల్లిస్తున్న తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులను చూస్తే గర్వంగా ఉందని వన్నియకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ 22 వ వార్డు అధ్యక్షుడు పూల శేఖర్, బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ నాయకులు శివకుమార్, లోకేష్, రమేష్, శేషయ్య, భవాని, రేఖ, శంకరమ్మ, మీనాక్షి, గంగమ్మ, చంద్రకళ, నంద, మణెయ్య, రమణ, గోపాల్, పెంచులమ్మ, మునికృష్ణయ్య, బాలసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## పంటల బీమాకు నేడు ఆఖరు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న రైతులు వరి పంట భీమా కు రేపే చివరి తేదీ, కాబట్టి రైతన్నలు ఎకరానికి 84 రూపాయలు చెల్లించి పంట భీమా ఇన్సూరెన్స్ నగదు 42000 కు తప్పకుండా పంట భీమా చేసుకోవాల్సిందిగా మనవి, అలాగే రబీ – 2024–25 సీజనుకు సంబంధించిన ఈ పంట నమోదు జరుగుతున్నది, పంట రుణాలు, పంట భీమా, అన్నిటికి ఈ పంట నమోదు తప్పనిసరి, కావున రైతులు తాము వేసిన అన్ని పంటలు రైతు సేవ కేంద్ర సిబ్బంది ద్వారా ఈ పంటలో నమోదు చేపించుకోవాల్సిందిగా మనవి, మండల వ్యవసాయ అధికారిణి, హేమలత అన్నారు.